ఆదివారం
గత వారం ఇంటర్వ్యూ పై దృష్టి (?)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 10+4 వెల: 6.50


2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2

# అసెంబ్లీలో చర్చిద్దాం రండి


గురువారం హైదరాబాద్‌లో మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి తదితరులు

## మూసీ పునరుజ్జీవనమే లక్ష్యం..

మూసీ పరీవాహక ప్రాంతంలోనే 3 నెలలు గడపండి

అక్కడి జీవితం బాగుందని చెబితే ప్రాజెక్టు రద్దు చేస్తాం

హరీష్, కెటిఆర్, ఈటలకు సిఎం రేవంత్ సవాల్

మూసీ డిపిఆర్‌కు జరిగిన ఒప్పందం రూ.141 కోట్లే..

కెసిఆర్.. మీరూ రండి రచ్చబండలో కూర్చొని చర్చిద్దాం: మీడియాతో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు17:** రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కార్ చేపట్టిందని, తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని, మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న తెలంగాణ రాజధాని హైదరాబాద్ తరహాలో దేశంలో మరొకటి లేదు.. అలాంటి మూసీ నదిని గత పాలకులు మురికి కూపంలోకి నెట్టారని బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. మూసీ నది పునరుజ్జీవనం వివరాలను గురువారం సాయంత్రం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించి తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల చేత పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేయించారు. అనంతర ఆయన మాట్లాడుతూ మూసీ నదీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, వారికి మెరుగైన జీవితం అందించాలని తాము భావిస్తున్నట్లు తెలిపారు. కొందరి మెదుల్లో మూసీలో ఉన్న మురికి కంటే ఎక్కువ >>2


సిజెఐ చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా

## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫారసు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత >>2

## రూ.33 లక్షల కోట్లతో భారీగా విద్యుదుత్పాదన

### వచ్చే ఎనిమిదేళ్లకు జాతీయ విద్యుత్ ప్రణాళిక

### 3.78 మిలియన్ల మె.వా. ఉత్పత్తి లక్ష్యం

**జల, పవన, బయోగ్యాస్ విద్యుదుత్పత్తి పెంచేందుకు చర్యలు**



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి వచ్చే 8 ఏళ్లకు దేశంలోని విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లు అవసరం ఉంటుందని అంచనా. ఇదే సమయంలో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈమేరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) 2032 వరకూ ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఇపి)ను రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25, 580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. ఇదే సమయంలో 115.48 వేల మంది సాంకేతిక సిబ్బంది, 35.49 వేల మంది నాన్ టెక్నికల్ సిబ్బందతో కలిపి మొత్తం దాదాపు 151 వేల మంది మానవ శక్తి అవసరం అని అంచనా వేయబడింది. జాతీయ విద్యుత్ ప్రకణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగావాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల(9,732 మెగావాట్లు)తో సహా291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా. అలాగే చిన్న జల, గాలి (అన్‌షోర్), ఆఫ్‌సోర్, బయోగ్యాస్, పంపు నిల్వ ప్లాంటు ద్వారా విద్యుత్ ఉత్పత్తిచేపట్టాలనిసూచించింది. వీటన్నింటికీ గాను రూ.33,60, 594 కోట్ల నిధులు అవసరం అవుతాయని వెల్లడించింది. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకంతో పాటు, వారికి శిక్షణ కీలకమని జాతీయ విద్యుత్ ప్రణాళికల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ స్పష్టం చేసింది. కాగా దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూ వస్తోంది. విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం గరిష్ట డిమాండ్ కంటే రెట్టింపు స్థాయికి చేరుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే కావడం విశేషం. ఈ నేపథ్యంలో భరత్ పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి చేరింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించిన సమాచారం >>2

**తెలంగాణలో సమృద్ధిగా నీరున్నా జలవిద్యుత్ పెంచలేని జెన్‌కో** 7

## 23న కేబినెట్ భేటీ

### ఈ నెలాఖరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం

### మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలకు అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు17:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 23న సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో 23నసాయంత్రం 4గంటలకు సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం,వరద నష్టం, రైతు భరోసా, హెల్త్,రేషన్ కార్డులు తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. కేబినెట్ భేటీకి మంత్రులు,ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. అన్ని వివరాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి. ఆటు, ఈ నెలాఖరున అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.


గురువారం పంచకులలో సిఎంగా ప్రమాణం చేసిన అనంతరం ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న నాయబ్‌సింగ్ సైనీ

## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ, చంద్రబాబు తదితరులు**

**చండీగఢ్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం >>2

## ఎపిలో రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు17:** నలుగురు ఐఏఎస్ అధికారులు డీవోపీటీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో గురువారం రిపోర్టు చేశారు. ఆమ్రపాలి,రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు రిపోర్టు చేశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి నలుగురు ఐఏఎస్ అధికారులు రిలీవ్ అయ్యారు. డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో నలుగురు అధికారులు రాష్ట్రానికి వచ్చారు. మరో అధికారి ఎం.ప్రశాంతి కూడా బుధవారం తెలంగాణలో రిలీవ్ అయ్యారు. అయితే ఆమె ఇంకా రిపోర్టు >>2


7

**గ్రూప్-1 అభ్యర్థుల భారీ ఆందోళన**

విద్యార్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



## హమాస్ చీఫ్ హతం!

### యాహ్యాసిన్వర్ మరణాన్ని ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతంచేసామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. సిన్వర్‌తమకు మోస్ట్ వాంటెడ్ శత్రువు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజిస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులు కూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్‌పుకార్లను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్‌చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్ఎ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్ఎను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నపుడే >>2

**ఘోర ప్రమాదం**
వికారాబాద్ జిల్లాలో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
ముగ్గురు మృతి 3

**గూగీ ప్రాపర్టీస్, అన్విత బిల్డర్స్‌పై ఐటి దాడులు** 3

**9 మంది విఐపిలకు ఎన్ఎస్‌జి భద్రత ఉపసంహరణ** 3

**షేక్ హసీనాకు బంగ్లా అరెస్టు వారంటు** 5

**రైళ్లలో అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి** 10






అభిధమ్మ దివస్ సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో బుద్ధుడికి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్


**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈ వెంట్‌లో నిఖిత విజయం సాధించారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనున్నారు. ఇకతాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖాపాండే, ఆయుశీదోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీపడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత పోర్వాల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# హమాస్ చీఫ్ హతం!

>> సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శతృవుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శతృవుల వేటలో ఉంటారు. మీ శతృవులు మీరు విసిరిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శతృవులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారినినిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్షణమంత్రి పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయిల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీనియన్లుమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యానంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజులకే హతమయినట్లు తెలుస్తోంది. గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటం మానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

## రూ.33 లక్షల కోట్లతో భారీగా విద్యుదుత్పాదన

>> ప్రకారం దేశంలో ఇప్పుడు వాస్తవంగా ఇంధన కొరతకు ఆస్కారం లేకుండా ఉత్పత్తి సమర్థ్యం పెరుగుదల చోటు చేసుకుంది. డిమాండ్ కంటే ఉత్పత్తి పెరగడం వల్ల విద్యుత్ మిగులు ఏర్పడింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశం నుండి 2.4 బిలియన్ యూనిట్లను ఎగుమతి చేసింది. మరోపక్క దేశంలో దాదాపు 27 గిగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదక శక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియాశీల నిర్మాణ దశలో ఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030 నాటికి 100 గిగావాట్లకు పెరుగుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.



THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15730 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7404 8156 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
[illegible]
0445 1872 3987 5354 6727 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2403 4260 5482 6931 9283
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9580
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1092 3154 4864 6134 7805
1111 3323 4897 6147 8033

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 309061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
3737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
[illegible]
0775 3448 5377 7085 8084 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5888 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

APPLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/
08953 14367 19325 37576 43966
52383 78133 83915 84465 86433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2882
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5941 7703 8198 9565
[illegible]
0605 1982 3509 5322 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9606
1066 2450 4107 6200 8617 9714
1138 2586 4204 6243 8657 9721
1202 2628 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

MALLANESAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 375250
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/
05520 13630 14679 19072 22254
28137 49160 55574 62913 82858
4th Prize Rs.200/-
0140 0358 1879 2338 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3143 3687 4885 8442 8633
[illegible]
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6186 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6334 8051 9907
1381 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
[illegible]

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/
00379 09294 09684 24563 56744
66994 70091 76131 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
[illegible]

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09289 09949 12086 34916
50477 77220 81291 87612 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
[illegible]

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47338 49308 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1780
3550 3831 8429 8787 9116
[illegible]

[illegible]

## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయ శాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు.

సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయ మూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీ కాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది. ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

>> చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయన ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

# అసెంబ్లీలో చర్చిద్దాం.. రండి

>> విషం ఉందని అందుకే ఈ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై ధ్వజమెత్తారు. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయని, తాము ఉన్నపళంగా నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించటం లేదని పేర్కొన్నారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చినట్లు తెలిపారు. నిర్వాసితులలో ఇష్టపూర్వకంగానే 200 కుటుంబాలు వెళ్లి డబుల్‌బెడ్రూం ఇళ్లలోకి వెళ్లి దసరా పండుగ చేసుకున్నారని చెప్పారు. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది తప్ప మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను కూల్చలేదన్నారు. చినుకు పడితే చాలు హైదరాబాద్ నగరంలో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోందన్న సిఎం రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి,.నదుల్లోకి చేరాలా... అలాగే రోడ్లపై ఉండాలా అని ప్రశ్నించారు. వరద నీరు ఇళ్లలోకి వస్తోందని, ఈ కారణంగా ప్రజలు తరచూ ప్రభుత్వంపై మండిపడటం సాధారణంగా మారిందన్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు మళ్లీ రాకూడదనే తాము ప్రయత్నాలు చేస్తున్నామని, ఇంతటి గొప్ప పనులు తాము చేస్తుంటే ప్రజల్లో అపోహలు సృష్టించి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సర్వనాశనం అవుతున్నా రాజకీయాలే ముఖ్యమయ్యాయా? అని విపక్షాలను ప్రశ్నించారు. దీనిపై అందరూ(ప్రజలు) ఒప్పుకుంటేనే ముందుకు వెళ్తామని, తాను కెప్టెన్ లాంటోడ్ని అని,ప్లేయర్స్ వద్దు అంటే ఆపేస్తా అని కీలక ప్రకటన చేశారు. నదీ గర్భంలో నివసిస్తున్న వారిపై ఆరు నెలల నుంచి అధికారులు సర్వే చేశారని, మూసీ పరివాహక ప్రాంతాల్లో 33 మంది అధికారుల బృందం పనిచేసిందన్నారు. హరీశ్,కెటిఆర్,ఈటెలకు సిఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని అడ్డుకుంటున్న ఈ ముగ్గురు నేతలు 3నెలలు పాటు మూసీ ఒడ్డున పేదలు ఖాళీ చేసిన ఇండ్లలో ఉండాలని, కిరాయి తానే కడతానని, వాళ్లు 3 నెలలు అక్కడ ఉండే రాజకీయం చేయాలని సవాల్ చేశారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ వాళ్లకు భోజనం కూడా పంపిస్తారని, వారికి కావాల్సిన వసతులు కూడా కల్పిస్తామని సవాల్ చేశారు. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడే ఉండి, మురికి వాసనలేదని, అక్కడి ప్రజల జీవితం బాగుందని నిరూపించాలని చెప్పారు. మీరు మూడు నెలలు అక్కడ నివాసం ఉండగలిగితే ప్రాజెక్టును అర్థాంతరంగా ఆపేస్తామని, మూసీ పునరుజ్జీవనం అందరూ వద్దంట ఆపేస్తామని, మూసి ప్రక్షాళన ఆపేస్తే,టెండర్ అగ్రిమెంట్‌కి నష్టం జరిగితే తన సొంత ఆస్తి అమ్మి కడతానని ముఖ్యమంత్రి రేవంత్ సవాల్ చేశారు. అద్దాల మేడ కోసం... అందమైన భామల కోసం మేం పనిచయడం లేదని, మూసీకి పునరుజ్జీవనం అందిస్తున్నామన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్,బిజెపి నేతలను దుయ్యబట్టారు. దాదాపు 300 కి.మీ. ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర,విశిష్టత ఉందని, కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్,రంగనాయక్ సాగర్,కొండపోచమ్మ బాధితులను దుర్మార్గంగా రాత్రికి రాత్రి ఖాళీ చేయించింది మీరు, ఎక్కడికైనా సెక్యూరిటీ లేకుండా రావడానికి సిద్ధంగా ఉన్నా, కెసిఆర్ నీ నియోజకవర్గానికి నేను వస్తా, రచ్చబండలో కూర్చొని చర్చిద్దామని సవాల్ చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టులో మునిగిన 14 గ్రామాల్లో ఏ ఒక్కరికైనా ఇండ్లు వచ్చిరా? మిడ్ మానేరు ముంపు బాధితులకు ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసింది మీరు అని బిఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ మేం అలా చేయడం లేదు. బఫర్ జోన్‌లో ఉన్న 10వేల కుటుంబాలకు కూడా పునరావాసం కల్పిస్తాం, ఈ నగరాన్ని అభివృద్ధి చేయడం విపక్షాలకు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టులో నా స్వార్థం లేదు. మూసీ విషం హైదరాబాద్ నగరాన్నే కాదు నల్లగొండను విషతుల్యం చేస్తోందన్నారు.

మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి లేదా మూసీ పునరుజ్జీవం కోసం విపక్షాల వద్ద ఉన్న ప్రణాళిక చెప్పాలని కోరారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి సూచనలు,సలహాలు ఇవ్వాలని,విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలని సిఎం సూచించారు. మూసి పునరుజ్జీవం కోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నిరోజులు చర్చిస్తారోన చర్చించాలని ప్రతిక్షాలకు సూచించారు. ఏం చేద్దామో చెప్పండీ అని ఈటెల,కిషన్‌రెడ్డి తదితర ఎంపీల సూచనలు అడిగారు,వారు కూడా అసెంబ్లీకి రావాలని ఆహ్వానించారు. అడ్వకేట్ జనరల్ వచ్చి సభలో విషయాలు చెప్పేందుకు అసెంబ్లీలో ప్రొవిజన్ ఉందని, అటువంటి ప్రొవిజన్‌తో ఎంపీలను కూడా సభలోకి తీసుకువస్తామని, అందుకోసం న్యాయ సలహా తీసుకుంటామని, గవర్నర్ అనుమతి తీసుకుంటామన్నారు. అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలతోపాటు ఎంపీల సలహాలు కూడా తీసుకుంటామని చెప్పారు. ఈలోగా రాత పూర్వకంగా మీమీ అనుమానాలు తనకు పంపమని సిఎం కోరారు. శనివారంలోపు తనకు ప్రశ్నలు పంపాలని సూచించారు. ప్రతి ప్రశ్నకూ సమాధానమిస్తామని స్పష్టం చేశారు. సభలో చర్చ పెడతామని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనం చేయాలా వద్దా? నల్లగొండ కమ్యూనిస్టులు కూడా చెప్పాలన్నారు. రాజకీయ పార్టీలతో సంప్రదింపుల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్ని రోజులంటే అసెంబ్లీ సమావేశాలు పెడదామని, అసెంబ్లీ సమావేశాల్లోనే అనుమానాలు అన్నీ బయటపెట్టండీ ప్రతి ప్రశ్నకు తానే స్వయంగా సమాధానం చెబుతానని విపక్షాలకు స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని, మూసీ నిర్వాసితులకు ఇచ్చే నష్టపరిహారం విపక్షాలు సలహాలు ఇవ్వాలని చెప్పారు. మాట్లాడితే లక్షా 50వేల కోట్లు అని మాట్లాడుతున్నారు. మీలా దోచుకోవడానికి ఇదేమైనా కాళేశ్వరం అనుకున్నారా? బిఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ రివర్‌కు సంబంధించి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసేందుకు ఐదు కంపెనీలను కలిపి కన్సార్టియం చేశామని, 18 నెలల్లో మూసీని ఎలా పునరుజ్జీవనం చేయాలో వారు డిపిఆర్ అందిస్తారని, ఇప్పటి వరకు మూసీ నదికి సంబంధించి జరిగిన ఒప్పందం రూ.141 కోట్లు మాత్రమే అన్నారు. డిపిఆర్‌లో ప్రాజెక్టును ఎలా పూర్తి చేయాలి, నిధులు ఎక్కడి నుంచి సేకరించాలి? వాటి కోసం ఎవరిని సంప్రదించాలి? ఎంత నిధులు ఖర్చు అవుతాయి? అనే వివరాలు చెబుతారని తెలిపారు. ఏ సంస్థల గురించి బిఆర్ఎస్ వాళ్లు మాట్లాడుతున్నారో అవే సంస్థలకు వాళ్లు కూడా గతంలో వాళ్లకు కాంట్రాక్టులు ఇచ్చారని, అప్పుడు లేని అభ్యంతరం మూసీ అభివృద్ధి విషయంలో ఎందుకు? వాళ్లు చేస్తే గొప్ప, మేం చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. హీరోషిమా,నాగసాకీలలో పడిన అణుబాంబు కంటే మూసీ ఆక్రమణ ప్రమాదకరమని, మూసీని ప్రక్షాళన చేయకుండా మురికిగా ఉంచడం దేశ ద్రోహం కంటే పెద్ద నేరమన్నారు.



న్యూఢిల్లీలోని వాల్మీకి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధీ

## గొప్ప మార్పు జరగాలంటే.. సాహసం చేసి తీరాలి: సిఎం రేవంత్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు17:** గొప్ప మార్పు జరగాలంటే... ఉక్కు సంకల్పంతో కూడిన సాహసం చేసి తీరాలని సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా పోస్ట్ పెట్టారు. 'గొప్ప మార్పు జరగాలంటే ఉక్కు సంకల్పంతో కూడిఇన సాహసం చేయాలి. దశాబ్దాలుగా మూసీ గర్భంలో జీవచ్ఛవాలుగా బతుకుతున్న పేదల బతుకులు మార్చే సంకల్పం నాది. మూసీ సాగునీరుగా పారి విషమే పంటలుగా మారి నల్లగొండ ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తున్న గరళ కూపాన్ని ప్రక్షాళన చేయాలన్న పట్టుదల నాది. విశ్వనగరంగా ఎదుగుతోన్న మన హైదరాబాద్ నగర,ఆర్థిక,పర్యాటక,వాణిజ్య రంగాల ఆయువు పట్టుగా మూసీని మార్చే బాధ్యత నాది. ఎన్ని దుష్ట శక్తులు అడ్డు వచ్చినా ఈ సంకల్పం చెరిగిపోదు... ఈ లక్ష్యం చెదిరిపోదు' అని ట్వీట్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## భారత్‌లో 12.9కోట్ల మందికి దుర్భర పేదరికం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశంలో పేదిరకం రోజురోజుకూ పెరుగుతున్నట్లు గణాంకాలు తేటతెల్లంచేస్తున్నాయి. 2024 మప్రపంచ బ్యాంకు నివేదికప్రకారం దేశంలో 12.9 కోట్లమంది దుర్భరపేదరికంలోనే బతుకీడుస్తున్నారు. వీరి ఆదాయం రోజుకు రూ.181 కన్నా తక్కువగా ఉందని నివేదికలో వివరించారు. అయితే 1990లో 43.1 కోట్లమంది పేదలు ఉండగా వీరి సంఖ్య తగ్గిందని తెలిపింది. 2021 నాటికి 3.8 కోట్లమంది పేదరికంనుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. మధ్యస్త ఆదాయ దేశాల్లో రోజుకు రూ.576 రూపాయలు సంపాదించేవారిని పేదలుగా పరిగణిస్తూ రూపొందించిన ఈ నివేదికలో భారత దేశపరిస్థితి దారుణంగా ఉందని తెలిపింది. రోజుకు రూజ.576 సంపాదించేవారిని ప్రామాణికంగా తీసుకున్నపుడు 1990ల కన్నా భారత్‌లో పేదరికంగా దారుణంగా ఉందని వివరించింది. ఇందుకు కారణం జనాభా పెరుగుదలేనని వివరించింది. ఇటీవల భారత ప్రభుత్వం విడుదలచేసిన గృహ వినియోగ వ్యయం, వ్యయసర్వేలో ఈ వివరాలను వెల్లడించలేదని తెలిపింది. కాగా ఆఫ్రికాసహా పలుదేశాల్లో 2030 నాటికి దుర్భర పేదరికాన్ని నిర్మూలించాలన్న లక్ష్యంపై ప్రత్యేకంగా దృష్టిసారించకపోతే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం కష్టసాధ్యమని తెలిపింది. పేదరిక నిర్మూలనా చర్యలు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందగమనంలో ఉన్నాయని ఆక్షేప్రించింది. ఈపరిస్థితిలాగే కొనసాగితే మరికొన్ని శతాబ్దాలు పేదరిక నిర్మూలనకు అవసరం అవుతాయని స్పష్టంచేసింది. అయితేప్రపంచ పేదరికంగా భారత్ వాటా మాత్రం రానున్న కొన్ని దశాబ్దాల్లో తగ్గే అవకాశం ఉందని దీనికి కారణం జిడిపి వృద్ధిచెందుతున్నదని అంచనావేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.16
అశ్వని మ.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) మ.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**కన్య :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మూసీ పునరుజ్జీవనం కోసం సియోల్ స్టడీ

### 21 నుంచి 24 వరకు సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

**హైదరాబాద్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** మురికికూపంగా మారిన మూసీని ప్రక్షాళనతో నదికి పూర్వవైభవం తేవడం, హైదరాబాద్‌ను గొప్ప హెరిటేజ్ నగరంగా తీర్చిదిద్దడం, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, ఉపాధి కల్పన, ఆదాయ మార్గాలు, అభివృద్ధి చేయడం కోసం కంకణం కట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా మరో కీలక ముందడుగు వేసింది. మూసి పునరుజ్జీవనం కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ అదికారులతో కూడిన బృందం ఈనెల 21వ తేది నుంచి 24వ తేది వరకూ దక్షిణ కొరియాలోని సియోల్ నగరాన్ని సందర్శించనున్నారు. సియోల్‌లో రివర్ ఫ్రంట్ అభివృద్ధికి బృంద సభ్యులు, క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. దీని కోసం బృందం సభ్యులు ఈనెల 20వ తేది వేకువ జామున హైదరాబాద్ నుంచి దక్షిణ కొరియాకు బయలు దేరి, ఈనెల 25వ తేదిన హైదరాబాద్‌కు చేరుకుంటన్నారు. ఈ బృందంలో మంత్రులు పి.శ్రీనివాస్‌రెడ్డి, పొన్న ప్రభాకర్, చీఫ్ అడ్వయిజర్ నరేందర్‌రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతఎంపి కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మహ్మద్ ముబీన్, కౌసర్ మోయినుద్దీ, జాఫర్ అలీ, రాజాసింగ్, కాలేరు వెంకటేష్, బలాల, సుధీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, అధికారులు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, ఎంఆర్‌డిసిఎల్ గౌంతమని, ఎంఆర్‌డిసిఎల్ ఎగ్జిక్యూటీ డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్‌సిడిసిఎల్ దత్తుపంతు, లైజనింగ్ ఆఫీసర్ ఎం.వి.వెంటకశేఖర్‌లు, హనుమంతరావు, కె.శ్రీరాంలు వెళ్లనున్నారు.

## ఎపిలో రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

>> ఇవ్వలేదు. కాగా ఈనెలాఖరులో రిటైర్డ్ అవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఏపీ క్యాడర్‌లో చేరినట్లుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖక కంప్లెయన్స్ రిపోర్టు పంపారు. ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఎఎస్‌లు సృజన,హరికిరణ్,శివశంకర్ బుధవారం సచివాలయానికి వచ్చి తెలంగాణ సిఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు. తెలంగాణ నుంచి రిలీవ్ కావాల్సిన ఐపిఎస్‌లకు ఇంకా కేంద్ర హోం శాఖ నుంచి అనుమతి రాలేదని తెలుస్తోంది.

# మహిళలను అన్నిరకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా?

## హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** మహిళలను పట్టించుకోకుండా అన్ని రకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా వారి నాయకత్వంలో మీరు పనిచేశారు అంటూ హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక విడియో ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నేడు మహిళ పట్ల ప్రేమ ఉన్నట్లు హరీష్‌రావు తెగ మాట్లాడుతున్నారని గతంలో మీ ప్రభుత్వ పాలనతో మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతోపాటు అభయహస్తం ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. బతుకమ్మ చీరలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీమంత్రి మీరు ఇచ్చిన చీరలు పాత ఇనుప సామాన్లకు పొలాల్లో పక్షులను భయపెట్టడానికి వాడినారని తెలంగాణ అక్క చెల్లెమ్మలకు అంతా మీ గురించి తెలుసని అన్నారు,. మహిళలపై అపారమైన ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చూతున్నారని మహిళా సాధికారత కోసం ఉన్నతంగా జీవించడానికి వారికి ఉచితంగా ఆర్టీసిలో బస్సు ప్రయాణం వసతి కల్పించామని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరాచేస్తున్నామని తెలిపారు. మహిళల పేరిట హెల్త్ డిజిటల్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు బిసి కమ్యూనిటికి చెందిన కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిన కెసిఆర్, కెటిఆర్

## రూ. 7 లక్షల కోట్లు అప్పు లేకుంటే హామీలన్నీ నెరవేర్చేవాళ్లం

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ కే దక్కిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ యస్.రాజేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో.. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ హయాంలో అదే తీరుగా నాశనమైందని దుయ్యబట్టారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల రూ. 7 వేల కోటులన వడ్డీ చెల్లించడం జరు గుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పు లేని పక్షంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేసేవారమని అన్నారు. 2017 లోబీఆర్‌ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని, నేడు కేటీఆర్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.రాజేష్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రాజేష్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంధాలయాలు అభివృద్ధి పధంలో పయనిస్తూ గ్రామాలలోని ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా గ్రంధాలయానికి గతంలో గొప్ప వ్యక్తులు చైర్మన్ బాధ్యతలు నిర్వ హించారని, వారి మార్గంలో రాజేష్‌రెడ్డి పనిచేసి గ్రంధాలయాలను గ్రామాలకు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. వికారాబాద్ అంటేనే విద్యకు నిలయం అని, పోటీ పరీక్షలకు సిద్దమయ్యే వారి కోసం అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి, తాండూరు శాసనసభ్యులు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుల్లపల్లి మంజుల, గ్రంథాలయ కార్యదర్శి సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## తెలంగాణ ప్రభుత్వము

### రెవిన్యూ (భూసేకరణ) శాఖ

**ఫారం-VI**

**(ప్రాథమిక నోటిఫికేషన్)**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూలు 19 సబ్ రూలు (1) ను అనుసరించి)

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం. జి3/4210/2023, తేది: 09.10.2024

రెవిన్యూ డివిజనల్ అధికారి,

హుస్నాబాద్ ఫైల్ నెం. డి/1229/2020, తేది: 04.10.2024

గెజిట్ నెంబరు : 130/2024 తేది: 09.10.2024

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరిచిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలము హుస్నాబాద్, తోటపల్లి మరియు మహమ్మదాపూర్ గ్రామాలలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 17.04 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా గౌరవెల్లి రిజర్వాయర్ డి4లో మైనర్లు & సబ్ మైనర్లు కాలువ నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని, భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీచేయనైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ.ఎమ్.ఎస్ నెం. 41, (LA. R&R/A2) Dept. తేది. 22-07-2016 ద్వారా నీటిపారుదల మరియు కమాండ్ ఏరియ డెవలప్‌మెంట్ శాఖా వారు 10-ఎ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అస్సెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలము హుస్నాబాద్, తోటపల్లి మరియు మహమ్మదాపూర్ గ్రామాలలో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 17.04 గుంటలు గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేయనైనది.

**షెడ్యూల్-1**

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | భూమి స్వభావం | భూసేకరణ విస్తీర్ణం ఎకరములు | పట్టాదారు పేరు & అనుభవదారు పేరు | [illegible] |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| గ్రామము: హుస్నాబాద్, మండలము: హుస్నాబాద్, జిల్లా: సిద్దిపేట | | | | | |
| Minor 14R of D4 Gouravelly Right Side Main Canal from KM 0.000 to KM 1.450 | | | | | |
| 1 | 1179 | ఖుష్కి/పట్టా | 0.26 | జిల్లెల రవీందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>జిల్లెల రాజిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>జిల్లెల అభి చందన్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి<br>కథ అరుణ్ రెడ్డితండ్రి సుధాకర్ రెడ్డి<br>పెసరి భాగ్యలక్ష్మి భర్త మహేష్<br>ప్రభుత్వ భూములు | |
| 2 | 1177 | ఖుష్కి/పట్టా | 1.22 | జిల్లెలా రాజిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>జిల్లెల తిరుపతి రెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>కామిరెడ్డి పూర్ణిమ భర్త రామేశ్వర్ రెడ్డి<br>కామిరెడ్డి క్రాంతి కుమార్<br>తండ్రి రామేశ్వర్ రెడ్డి<br>జిల్లెల తరుణ్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి<br>తాడ ప్రశాంత్ కుమార్ తండ్రి దామోదర్<br>ప్రభుత్వ భూములు | |
| 3 | 1176 | ఖుష్కి/పట్టా | 1.17 | గంగమ్మ వెంకట్రామ్ రెడ్డి<br>తండ్రి లింగారెడ్డి<br>గంగమ్మ సుధాకర్ రెడ్డి తండ్రి లింగారెడ్డి<br>మాటీల లక్ష్మి భర్త మల్లయ్య<br>మేరుగు రామ భర్త మల్లయ్య<br>పందిపెల్లి కనకలక్ష్మి భర్త రాజయ్య<br>మేరుగు రాజవ్వ భర్త వెంకటయ్య<br>పందిపెల్లి కొమురవ్వ భర్త కేశయ్య<br>పందిపెల్లి పోశవ్వ భర్త రాజయ్య<br>పందిపెల్లి వజ్రవ్వ భర్త కొమురయ్య<br>లయతకుల రాధవ్వ భర్త రాజయ్య | |
| 4 | 82 | ఖుష్కి/పట్టా | 0.39 | బాషవేణి సమ్మయ్య తండ్రి రాజయ్య<br>కోనేటి సరస్వతి భర్త ఎల్లయ్య<br>చెన్నవేణి సమ్మయ్య తండ్రి కొమురయ్య<br>ముద్దం సురేందర్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి<br>ముద్దం రష్మీలా భర్త మహేందర్ రెడ్డి<br>ముద్దం షర్మీలా భర్త మహేందర్ రెడ్డి<br>ముద్దం సాయికిరణ్‌రెడ్డి<br>తండ్రి సురేందర్ రెడ్డి<br>చెన్నవేణి విద్యాసాగర్ తండ్రి సమ్మయ్య | |
| 5 | 83 | ఖుష్కి/పట్టా | 1.07 | కసబోయిన కాంతమ్మ భర్త సాయిలు<br>బొజ్జ తిరుపతి తండ్రి మల్లయ్య<br>జీల రాజయ్య తండ్రి ఎల్లయ్య<br>జీల బుచ్చయ్య తండ్రి ఎల్లయ్య | |
| 6 | 1200 | ఖుష్కి/పట్టా | 0.33 | చామంతుల మల్లయ్య తండ్రి మల్లయ్య<br>బూడిద రాజేశ్వరి భర్త మల్లేశం<br>సావుల కునకయ్య తండ్రి మల్లయ్య<br>సావుల వెంకటయ్య తండ్రి మల్లయ్య<br>నీటిపారుదల ప్రాజెక్టులు | |
| 7 | 1163 | ఖుష్కి/పట్టా | 0.20 | ముద్దం వెంకట్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి<br>ముద్దం హర్షవర్దన్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి | |
| 8 | 1164 | ఖుష్కి/పట్టా | 0.21 | గడ్డం భాగ్యమ్మ భర్త మారుతీ<br>గడ్డం మమత భర్త సుధాకర్<br>గడ్డం శ్రీమతి భర్త ప్రభాకర్<br>గడ్డం భారతి భర్త శ్యాంసుందర్<br>గడ్డం లక్ష్మి భర్త రామస్వామి<br>గడ్డం జయమ్మ భర్త కనుకయ్య<br>కేసిరెడ్డి బుచ్చి రెడ్డి తండ్రి రామ్ రెడ్డి<br>ఎల్లు రవీందర్ రెడ్డి తండ్రి బాపు రెడ్డి | |
| విస్తీర్ణం: | | | 7.25 | | |
| గ్రామము: హుస్నాబాద్, మండలము: హుస్నాబాద్, జిల్లా: సిద్దిపేట | | | | | |
| Sub Minor 4L on Minor 14R of D4 Gouravally Right Side Main Canal from KM 0.000 to KM 0.325 | | | | | |
| 1 | 1179 /1 | ఖుష్కి/పట్టా | 0.20 | జిల్లెలా రవీందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>జిల్లెల రాజిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>జిల్లెల అభిచందన్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి<br>కథ అరుణ్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>పెసరి భాగ్యలక్ష్మి భర్త మహేష్<br>ప్రభుత్వ భూములు | |
| 2 | 1177 /3 | ఖుష్కి/పట్టా | 0.18 | జిల్లెలా రాజిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>జిల్లెల తిరుపతి రెడ్డి తండ్రి నారాయణరెడ్డి<br>కామిరెడ్డి పూర్ణిమ భర్త రామేశ్వర్ రెడ్డి<br>కామిరెడ్డి క్రాంతికుమార్ తండ్రి రామేశ్వర్‌రెడ్డి<br>జిల్లెల తరుణ్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి<br>తాడ ప్రశాంత్ కుమార్ తండ్రి దామోదర్<br>ప్రభుత్వ భూములు | |
| 3 | 1176 /3 | ఖుష్కి/పట్టా | 0.04 | గంగమ్మ వెంకట్రామ్ రెడ్డి తండ్రి లింగారెడ్డి<br>గంగమ్మ సుధాకర్ రెడ్డి తండ్రి లింగారెడ్డి<br>మాటీల లక్ష్మి భర్త మల్లయ్య<br>మేరుగు రామ భర్త మల్లయ్య<br>పందిపెల్లి కనకలక్ష్మి భర్త రాజయ్య<br>మేరుగు రాజవ్వ భర్త వెంకటయ్య<br>పందిపెల్లి కొమురవ్వ భర్త కేశయ్య<br>పందిపెల్లి పోశవ్వ భర్త రాజయ్య<br>పందిపెల్లి వజ్రవ్వ భర్త కొమురయ్య<br>లయతకుల రాధవ్వ భర్త రాజయ్య | |
| 4 | 1178 | ఖుష్కి/పట్టా | 0.24 | బద్దిపడిగె ఇంద్రకిరణ్ రెడ్డి భర్త లీనాగారెడ్డి<br>చెన్నూరి ఉప్పలయ్య తండ్రి హన్మంతు | |
| విస్తీర్ణం: | | | 1.26 | | |
| గ్రామము: హుస్నాబాద్, మండలం: హుస్నాబాద్, జిల్లా: సిద్దిపేట | | | | | |
| Sub Minor 3R on Minor 14R of D4 Gouravelly RMC from KM 0.000 to KM 0.050 | | | | | |
| 1 | 1177 /1 | ఖుష్కి/పట్టా | 0.05 | జిల్లెలా రాజిరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>జిల్లెల తిరుపతి రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి<br>కామిరెడ్డి పూర్ణిమ భర్త రామేశ్వర్ రెడ్డి<br>కామిరెడ్డి క్రాంతికుమార్ తండ్రి రామేశ్వర్‌రెడ్డి<br>జిల్లెల తరుణ్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి<br>తాడ ప్రశాంత్ కుమార్ తండ్రి దామోదర్<br>ప్రభుత్వ భూములు | |
| విస్తీర్ణం: | | | 0.05 | | |
| గ్రామము: తోటపల్లి, మండలం: హుస్నాబాద్, జిల్లా: సిద్దిపేట | | | | | |
| Minor 7L of D4 Gouravelly Right Side Main Canal from KM 3.600 to KM 4.400 | | | | | |
| 1 | 233 | ఖుష్కి/పట్టా | 1.07 | కాయిత రాజిరెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి<br>బొప్పారాజు సాహిత్య భర్త సంజీవరావు<br>బొప్పారాజు సాయి భరత్<br>తండ్రి రాజేశ్వర్ రావు<br>గౌరిశెట్టి వీరేశం భర్త రాజేవీర్<br>ఐలేని సంజీవరెడ్డి తండ్రి ఆగమ్ రెడ్డి | |
| 2 | 159 | ఖుష్కి/పట్టా | 1.22 | కాయిత వెంకట రెడ్డి తండ్రి మల్లా రెడ్డి<br>మారుపాక రాజు తండ్రి లస్మయ్య<br>మారుపాక మల్లేశం తండ్రి మైసయ్య<br>కయిత బాల్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>కయిత రవీందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>ఎలకంటి దేవేందర్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి<br>కాయుత రూప బాల్ రెడ్డి<br>ఎలకంటి సుధారాణి భర్త దేవేందర్ రెడ్డి<br>కయిత వెంకట సాయి<br>తండ్రి నారాయణ రెడ్డి | |
| 3 | 155 | ఖుష్కి/పట్టా | 0.34 | భూతగడ్డం వెంకటరాజయ్య తండ్రి బాలయ్య<br>భూతగడ్డం అంజయ్య తండ్రి వెంకటరాజం<br>భూతగడ్డం శ్రీనివాస్ తండ్రి వెంకటరాజం<br>జంగా శ్యాంసుందర్ రెడ్డి వెంకట రెడ్డి<br>జంగా శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి<br>భూతగడపు వినోద్ కుమార్<br>తండ్రి వెంకటరాజం<br>మిట్టపల్లి సాయి లిఖిత భర్త ఎల్లారెడ్డి<br>దుబ్బాక లావణ్య భర్త బాల్ రెడ్డి<br>బూతగడ్డ కనకవ్వ భర్త వెంకటరాజం | |
| 4 | 162 | ఖుష్కి/పట్టా | 0.35 | రాయ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తండ్రి కనుక రెడ్డి<br>రాము చద్ద తండ్రి గల్ రెడ్డి దాడ<br>రాయ్ రెడ్డి రజిత భర్త రాజి రెడ్డి<br>గోపు రోహిత్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | |
| విస్తీర్ణం: | | | 4.18 | | |
| గ్రామము: మహమ్మదాపూర్, మండలం: హుస్నాబాద్, జిల్లా: సిద్దిపేట | | | | | |
| Minor 14R of D4 Gouravelly Right Side Main Canal from KM 1.885 to KM 2.363 & KM 2.840 to KM 2.930 | | | | | |
| 1 | 234 | ఖుష్కి/పట్టా | 1.20 | తునికి సుస్మిత కేరాఫ్ శ్రీధర్ రాజు<br>అనగోని భాగ్య లక్ష్మి కేరాఫ్ తిరుపతయ్య<br>గంగం శ్రావణ్ కుమార్ రెడ్డి<br>తండ్రి తిరుపతి రెడ్డి<br>గంగమ్మ ప్రతాప్ రెడ్డి<br>తండ్రి తిరుపతి రెడ్డి | |
| 2 | 235 | ఖుష్కి/పట్టా | 1.05 | గోలిపల్లి మల్లా రెడ్డి తండ్రి రాజిరెడ్డి<br>గోలిపల్లి రాంరెడ్డి తండ్రి రాజిరెడ్డి<br>గంగమ్మ శ్రావణ్ కుమార్ రెడ్డి<br>తండ్రి తిరుపతి రెడ్డి<br>గోలిపల్లి రామ తండ్రి రాంరెడ్డి<br>గోలిపల్లి సంజీవ్ తండ్రి మల్లయ్య<br>సున్నం రాహుల్రెడ్డి తండ్రి రాంరెడ్డి<br>సున్నం విజయ కేరాఫ్ రాంరెడ్డి<br>అక్కు రాజు తండ్రి యాదగిరి<br>సున్నం కుమార్ తండ్రి రాజయ్య<br>ముక్కెర ఐలయ్య తండ్రి మల్లయ్య<br>ముక్కెర గట్టయ్య తండ్రి మల్లయ్య<br>ముక్కెర ఉదయ్ తండ్రి మల్లయ్య | |
| 3 | 238 | ఖుష్కి/పట్టా | 0.01 | గోలిపల్లి రాజిరెడ్డి తండ్రి జగ్గయ్య<br>కొండి వెంకట్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి<br>సున్నం రాంరెడ్డి తండ్రి రాజిరెడ్డి<br>సున్నం మహేందర్ రెడ్డి తండ్రి లింగారెడ్డి<br>సున్నం రవి @ రవీందర్ రెడ్డి<br>తండ్రి లింగారెడ్డి<br>కొండి శివ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి<br>గోలిపల్లి స్వప్న కేరాఫ్ వేణు గోపాల్ రెడ్డి<br>చల్లా మాధవరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి<br>గోలిపల్లి రాధిక కేరాఫ్ శ్రీనివాస్ రెడ్డి | |
| 4 | 239 | ఖుష్కి/పట్టా | 0.24 | బద్దం అరుణ కేరాఫ్ శ్రీనివాస్ రెడ్డి<br>బద్దిపడిగె ఆదిరెడ్డి తండ్రి లింగారెడ్డి<br>గోలిపల్లి రాజిరెడ్డి తండ్రి జగయ్య<br>కొంచెం కొమురయ్య తండ్రి చిన్నా మల్లయ్య<br>కొంచెం రాజయ్య తండ్రి చిన్నా మల్లయ్య<br>కొంచెం వెంకటయ్య తండ్రి చిన్నా మల్లయ్య<br>మర్యాల తిరుపతి రెడ్డి తండ్రి బాలరెడ్డి<br>కత్తుల సమ్మ రాజు తండ్రి వెంకటయ్య<br>కుంచం రాజయ్య తండ్రి రాజకొమురయ్య<br>కుంచం కిష్టయ్య తండ్రి రాజకొమురయ్య<br>కుంచం మల్లయ్య తండ్రి రాజకొమురయ్య<br>కుంచం వెంకటయ్య తండ్రి రాజకొమురయ్య<br>కుంచం రమేష్ తండ్రి రాజయ్య<br>రావుల సురేందర్ రెడ్డి తండ్రి చాంద్ రెడ్డి | |
| విస్తీర్ణం: | | | 3.10 | | |
| మొత్తం విస్తీర్ణం: | | | 17.04 | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు చట్టప్రకారం భూనష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్, మరియు వివరములు జిల్లా కలెక్టర్ సిద్దిపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం అనుమతించ నైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా, ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై సెక్షన్ 15(1) అభ్యంతరములు ఉన్నచో ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకముగా తెలియజేయవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్. | అదనపు కలెక్టర్ సిద్దిపేట. | జిల్లా కలెక్టర్ సిద్దిపేట. |

DIPR. R.O.No.299/LA/PP/Agency/Advt./2024-25

# విద్యారంగం సవాళ్లను ఎదుర్కొంటోంది

## ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీపడాలి

## ఎన్ఇపి-2020ని దశలవారీగా అమలు చేస్తాం

### ఉన్నత విద్యామండలి నూతన ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడేలా విద్యా వ్యవస్థలో మార్పులు రావల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. ప్రస్తుతం విద్యారంగం పలు సవాళ్లను ఎదుర్కొంటోందని.. వాటిని అధిగమించి రాష్ట్రంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్-1గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం కూడా బాధ్యతలు తీసుకున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి బాధ్యతలు తీసుకున్న అనంతరం ఉన్నత విద్యా మండలి ఉద్యోగులు, సిబ్బందితో ఛైర్మన్ సమావేశమయ్యారు. తరువాత మీడియాతోనూ మాట్లాడారు. తనను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా నియమించి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను గత 25 సంవత్సరాలుగా నల్సార్ యూనివర్సిటీతోపాటు, మహేంద్రా యూనివర్సిటీలోనూ ప్రొఫెసర్‌గా పనిచేసినట్టు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ లాగా.. అకడమిక్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ ఉండేలన్నారు. విద్యాను విద్యార్థుల దగ్గరికి తీసుకెళ్లాలని.. అందుకోసం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకోవల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో యూనివర్సిటీల్లో మార్పులు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020ని రాష్ట్రంలో అమలు చేయనున్నట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలాగా తెలంగాణ విద్యార్థులను తయారు చేయడం కోసం ప్రయత్నం చేస్తామన్నారు. ప్రపంచీకరణ పెరిగిపోతున్న తరుణంలో.. విద్యారంగం కూడా గ్లోబలైజేషన్‌గా మారిందన్నారు. గ్లోబలైజేషన్ ఛాలెంజెస్‌ను విద్యార్థులు ఎదుర్కొని వాటిని అధిగమించేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల్లో మార్పులు తీసుకురానున్నట్టు తెలిపారు. యూనివర్సిటీల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని.. నియామకాలను భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నదానికంటే మెరుగ్గా చేయడానికి ప్రయత్నం చేయడంపై దృష్టి పెడతామన్నారు. ఇన్నోవేటివ్ కోర్సులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. యూనివర్సిటీల్లోనూ మార్పులు తీసుకొస్తామని, సమాజానికి ఉపయోగపడేలాగా సిలబస్‌లోనూ మార్పులు చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యన గాడిలో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్-1 ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం తెలిపారు. చదువుకోగానే ఉద్యోగం వెంటనే రావడం లేదని.. ఉపాధి అవకాశాలు లభించేలా విద్యలో మార్పులు తీసుకు రావాలన్నారు. ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా కొనసాగిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ కొత్తగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా నియమితులైన బాలకిష్టారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇప్పటి వరకు సహకరించిన ఉన్నత విద్యా మండలి ఉద్యోగులు, సిబ్బందికి.. అలాగే మీడియాకి ధన్యవాదాలు తెలిపారు.

# గూగీ ప్రాపర్టీస్, అన్విత బిల్డర్స్‌పై ఐటి దాడులు

## 30 టీమ్‌లు ఏకకాలంలో 30 కేంద్రాల్లో సోదాలు


**హైదరాబాద్, అక్టోబరు 17:** ఆదాయపు పన్నుశాఖ అధికారులు నగరంలోని వివిధప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలునిర్వహించారు. వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు, ఆ సంస్థల డైరెక్టర్ల ఇళ్లు ఆఫీసుల్లో ఈ సోదాలుజరిగాయి. జూబ్లీహిల్స్, రాయ్‌దుర్గం, కొల్లూరు, సంగారెడ్డి ప్రాంతాల్లో సుమారు 30 కేంద్రాల్లో ఏకకాలంలో వివిధ ఆదాయపు పన్నుశాఖ బృందాలు ఈదాడులునిర్వహించాయి. అన్వితా బిల్డర్లు, గూగీ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ సంస్థలు, నివాసాలపై ఈ సోదాలు నిర్వహించారు. పన్నుల ఎగవేతకు సంబంధించి ఈ రెండుసంస్థలు గత కొంతకాలంగా ఆదాయపు పన్ను నిఘాలో ఉన్నాయి. గత ఏడాది ఫిబ్రరిలో కూడా గూగీ ప్రాపర్టీస్‌పై ఐటి అధికారులు సోదాలునిర్వహించారు. గూగీ ఒక రియల్‌ఎస్టేట్ కంపెనీ, ఆతర్వాత నిర్మాణ రంగం, హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ వ్యాపారా ల్లోకి విస్తరించింది. హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలోకూడా గూగీస్ విస్తరించింది. గురువారం ఐటిశాఖప్రత్యేక బృందాలు మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ల ఇళ్లు కార్యాలయాలపై దాడులుచేసాయి. మొత్తం 30 ఐటిశాఖ టీమ్‌లు ఈ దాడుల్లో పాల్గొన్నాయి. గూగీ ప్రాపర్టీస్, అనుబంధ సంస్థలను యాస్మీన్ ఫాతిమా, అక్బర్‌షేక్‌లు నిర్వహిస్తున్నారు. గడచిన కొంతకాలంగా ఈ సంస్థ పెట్టు బడులను, నిర్మాణరంగంలోని ఇతర ఆస్తుల వివరాలపై నిఘా వేసింది. ఐటి నియమ నిబంధనలకు అనుగుణంగా పన్ను చెల్లిం పుల్లేవని, పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అక్బర్ మలక్‌పేట నియోజకవర్గంనుంచి పోటీచేసి మజ్లిస్ ఎమ్మెల్యే అహ్మద్: బలాలా చేతిలో ఓటమి చవిచూసారు. అక్బర్‌షేక్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోకొనసాగుతున్నారు. పార్టీలో క్రియాశీలక నేతగా ఎదిగారు.

# జాతీయ రహదారిపై ఘోరప్రమాదం

## వికారాబాద్ జిల్లా పూడూరు గేట్ వద్ద బైక్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు

## ముగ్గురు యువకులు మృతి

### మృతులు మేడికొండ, గొంగుపల్లి వాసులుగా గుర్తింపు



నవీన్ (ఫైల్), హర్షవర్ధన్ (ఫైల్), ప్రవీన్ (ఫైల్)

**పూడూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు గేట్ వద్ద హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసి బస్సు, బైకును ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు యువకులు ఘటనాస్థలంలోనే మృతి చెందారు. చెన్‌గోముల్ ఎస్ఐ మధు సూదన్‌రెడ్డి కథనం ప్రకారం.. పూడూరు మండ లం పరిధిలోని మేడి కొండకు చెందిన చిల్కమర్రి నవీన్‌కుమార్(21) వికారాబాద్ ఎస్ఎపి కళాశాలలో ఎన్‌సిసిలో శిక్షణ పొందేవాడు. అదే గ్రామానికి చెందిన బుడ్డమొల్ల హర్షవర్ధన్(16) అంతగిరిపల్లిలో 9వ తరగతి చదువు తున్నాడు.గొంగుపల్లికి చెందిన మిట్టకంకటి ప్రవీన్ (20)ప్రైవేటుగా పని చేస్తున్నాడు. అయితే ప్రవీన్ తన అమ్మమ్మ ఊరు మేడికొండకు బుధవారం సాయంత్రం బైక్‌పై వెళ్లి గురువారం ఉద యం 11 గంటలకు నవీన్‌కుమార్, హర్షవర్ధన్‌తో కలిసి మన్నెగూడవైపు టిఎస్34 హెచ్1941 నెంబరు బైక్‌పై వెళుతుండగా, పూడూరు గేట్ సమీపంలోకి రాగానే అదే సమయంలో హైదరా బాద్-1డిపోకు చెందిన టిఎస్ 34 జడ్0020 నెంబరు సేడెంకు వెళ్లే ఆర్టీసి బస్సు ఎదురుగావస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్‌పై వెళుతున్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలై మృతి చెందారు. మృతుల బంధువుల పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టు మార్టం నిమి త్తం మృత దేహాలను పరిగి ప్రభు త్వాస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

### ఘటనాస్థలాన్ని సందర్శించిన ఎస్‌పి నారాయణరెడ్డి

హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై పూడూరుగేట్ వద్ద జరిగిన ఘోరరోడ్డు ప్రమాద ఘటనను తెలుసుకున్న వికారాబాద్ జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి, పరిగి డిఎస్‌పి కరుణసాగర్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌తో కలిసి సంఘటన స్థలానికి చేరు కొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మధుసూదన్‌రెడ్డిని ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రూ.10 నాణేల వినియోగంపై ఆర్‌బిఐ అవగాహన

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో 10 రూపాయల నాణేల స్వీకరణ, మారకంపై రిజర్వ్ బ్యాంక్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 10 రూపాయల నాణాన్ని తీసుకునేందుకు వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు విముఖ చూపుతుండటంతో వాటి వినియోగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు చేపట్టింది. 10 రూపాయల నాణేలను మేము అంగీకరిస్తాము. మీరు అంగీకరించండి అనే నినాదంతో అన్ని నగదు ఉపసంహరణ విభాగాల వద్ద ప్రజలకు ప్రముఖంగా కనిపించేలా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటిఏ రాష్ట్రంలో ఎంపిక చేసిన బ్యాంకుల సమన్వయంతో 10 రూపాయల నాణేల స్వీకరణపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రాచారన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల మేరకు బ్యాంకుల సిబ్బంది రిటైల్ కస్టమర్లు, చిన్న వ్యాపారులు, కిరాణా దుకాణాలు, రైతు బజార్లు తదితర వాటి వద్ద కరపత్రాలను అఅతికించడం వంటి వాటిని అమలు చేస్తోంది.

# తొమ్మిది మంది విఐపిలకు ఎన్ఎస్జీ భద్రత ఉపసంహరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** అత్యంతప్రముఖుల భద్రతా విధులనుంచి కౌంటర్ టెర్రిస్టు కమాండో ఫోర్స్ ఎన్నెస్జీ(ఎన్ఎస్జీ)నిదశలవారీగా ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్ఎస్జీ స్థానే ఆబాధ్యతలను సిఆర్‌పీఎఫ్‌కు అప్పగించింది. రెండునెలల్లోనే ఈప్రక్రియ పూర్తవుతుందని కేంద్ర హోంశాఖలోని కొందరు అధికారులు తెలిపారు. కేంద్రం కొత్తనిర్ణయంతో తొమ్మిదిమంది జడ్‌ప్లస్ కేటగిరీ విఐపిలకు ఇస్తున్న ఎన్ఎస్జీభద్రతను ఇకనుంచి సిఆర్‌పిఎఫ్ చేపట్టనున్నది. బ్లాక్‌క్యాట్ కమెండోలతో జడ్‌ప్లస్ కేటగిరీభద్రతలో ఉన్న తొమ్మిది మందిలో యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, బిఎస్పీ అధినేత్రి మాయావతి, కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బిజెపి అగ్రనేత మాజీ ఉపప్రధాని ఎల్కె అధ్వాని, కేంద్ర షిప్పింగ్‌మంత్రి శరభానంద సోనోవాల్, బిజెపినేత ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్‌సింగ్, జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం డిపిఎపి అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్య క్షుడు ఫరూక్ అబ్దుల్లా, ఎపి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడులు ఉన్నా రు. వీరికి ప్రస్తుతం ఎన్ఎస్జీ భద్రత ఉంటే ఆస్థానంలోనే ఇపుడు సిఆర్‌పిఎఫ్ భద్రత కల్పించనున్నారు. ఏకకాలంలో దేశవానయప్తంగా ఎక్కువ ప్రాంతాల్లో ఉగ్రదాడులు చోటుచేసుకుంటే వారిపై పోరుకు ఎన్ఎస్జీ కమాండోల కొరత ఏర్పడుతోంది. అందుకే వారిని విఐపిల భద్రతనుంచి ఉపసంహరించాలని 2012నుంచి ప్రణాళికలున్నాయి. వాటిని ప్రస్తుత మోడీ సర్కారు ఆచరణలోకి తెచ్చింది. తాజా నిర్ణయంతో దాదాపు 450 మంది బ్లాక్‌క్యాట్‌కమాండోలు విఐపి భద్రతా విధులనుంచి తప్పుకుంటున్నారు. అలాగే సీఆర్పీఎఫ్ విఐపిల భద్రతకోసం ప్రస్తుతం ఆరు బెటాలియన్లు ఉన్నాయి. ఎన్ఎస్జీ కమాండోల ఉపసంహరణతో అదనంగా మరో తొమ్మిది మంది విఐపిలకు భద్రత కల్పించాల్సి ఉన్నందున ఏడో బెటాలియన్‌ను కూడా కేంద్రం మంజూరుచేసింది.


తెలంగాణ ప్రభుత్వం

**మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం వికారాబాద్, వికారాబాద్ జిల్లా**

లేఖ నెం: MCV/E/2009/2024 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 16.10.2024

వికారాబాద్ మునిసిపాలిటీలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం పై (వెబ్‌సైట్:tender.telangana.gov.in) అర్బన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం యొక్క నిర్మాణానికి టెండర్లు కోరబడుతున్నవి. టెండరు యొక్క షెడ్యూలు. 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 16.10.2024 ఉ.11.00గం. 2. బిడ్ దాఖలు ముగింపు తేది : 22.10.2024 సా.04.00గం. 3. బిడ్ తెరచు తేది : 22.10.2024 సా.04.01గం. 4. పనుల మొత్తం సంఖ్య : 01 పనులు. 5. మొత్తం సొమ్ము : రూ.1.43 కోట్లు. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ (వెబ్‌సైట్:tender.telangana.gov.in)ను సంప్రదించండి.

సం/-. కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ.

DIPR.NO. 5403-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 17.10.2024


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**Case No. O.A. No. 280 of 2024**

**Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.**

Between:
**Indian Overseas Bank, Kalyan Nagar Branch**
Vs.
**M/s Madhuri Selections**

To,

1. **M/s. Madhuri Selections,** Prop Smt. D. Karthika, Regd. Office at Plot No. 2, Shop No. 1 & 2, Beside Andhra Bank, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad.
2. **Smt. D. Karthika,** W/o. Not Known, Occ: Proprietor of Madhuri Selections, Regd. Office at Plot No. 2, Shop No. 1 & 2, Beside Andhra Bank, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad.

Also at:- **M/s Madhuri Selections,** Prop Smt. D. Karthika, #122-9/2, Venkataramana Colony, KPHB Colony, Hyderabad-500085

**....Defendants**

**SUMMONS**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.22,20,746.00 (Application along with copies of Documents etc. annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted:

(ii) To disclose particulars of properties or assets other than properties and assets spec- field by the applicant under serial number 3Aof the original application:

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or dis- closed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets;

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 08-11-2024 at 10.30 AM failing which the application shall be heard and decided in your absence. Give under my hand and seal of the Tribunal on this the 30th Day of Sep 2024.

Sd/- Registrar, DRT-2,
1st Floor, Triveni Complex,
Abids, Hyderabad

వార్త

దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని, యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

**సి.వి.ప్రసాద్**

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాలన్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్ట్‌లు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిపై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఏ-2 ప్రభుత్వం ఎస్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్, పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది. ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది. ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్, కుటుంబ పెన్షన్, కనీస పెన్షన్‌పై ఆల్ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది. దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది.

ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది. ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ, సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది. ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను, గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు. ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని, యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. ●

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!

రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్తున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జన భర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్బైఎనిమిది వేల నూటఎనభై తొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది. సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్ఫైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు. ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు, కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి. ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్యా రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

> ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.
>
> బెంజిమెన్ ఫ్రాంక్లిన్



> నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.
>
> మహాత్మాగాంధీ



# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

**డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు**

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి. ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వాలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరొకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు. ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు, పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది. ●

# ప్రజావాక్కు



## యుద్ధాలను పట్టించుకోని యుఎన్‌ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది. 1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు. అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్య సమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్‌ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎమ్‌గారు న్యాయ సమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థం పర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇన్‌స్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు, సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే. తేలుకుట్టిన దొంగల్లాగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు. వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు. తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఒపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది. ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు, తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంచ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంచ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్దిపేటజిల్లా

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

**డా: చిట్యాల రవీందర్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలసవాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలసవాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే, ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే, ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి. హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని, అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది. ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది. భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం, గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం. పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు. ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు. చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించకపోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది. ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు, వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి. తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు. ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే, టారిఫ్‌లు, వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగిటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో. రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలివుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్లు కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి, థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, ఆత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి డోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, డోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్దికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.



## మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్య బంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగంల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్పటికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

## హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

## అధ్యక్షురాలిగా తొలి సంతకం వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!



### యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమిం చడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడం తోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్–మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.



## మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

### ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు

**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న బైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించ డంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచార ణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధా రంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120–బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్



### భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారందరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఓజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ పన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జీ20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

## పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టీతో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతో పాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లండింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అదికారులుత ఎలిపారు. లండింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యఫ్రాంటియర్ రైల్వే సిపిఆర్ఓ వెల్లడించారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్



**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరు పరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

## ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

### కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.

## సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

# నిరుద్యోగులను రెచ్చగొడుతున్న కెటిఆర్



## గ్రూప్-1 అభ్యర్థుల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

### టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిరుద్యోగులను రెచ్చగొడుతున్నాడు, పదేళ్లు నిరంత రాయంగా పరిపాలించి మీరు ఇచ్చిన ఉద్యోగాలెన్నో ముందు చెప్పండి మేం వచ్చిన 9నెలలలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చాం అని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

గాంధీభవన్‌లో గ్రూప్-1 ఔత్సాహిక అభ్య ర్థులతో టిపిసిసి చీఫ్ గురువారం సమావేశమై మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల మాకు చిత్తశుద్ధి ఉందని మీ నాయన ఏడున్నర లక్షల అప్పు మా నెత్తిలో పెట్టడం వల్ల ఆర్థికంగా ఎంత ఇబ్బంది అయినా ఒక్కొక్క గ్యారెంటీ అమలు చేస్తున్నా మని అన్నారు. రైతు రుణమాఫీ చేశాము, ఉచిత బస్సు ప్రయాణం వసతి కల్పించాము, 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాము అని కాంగ్రెస్ సంక్షేమపథకాల జాబితాను బి.ఎం.కె.గౌడ్ ఏకరువు పెట్టారు.అంతేకాదు అభివృద్ధి కూడా ముందుకు తీసుకొని పోతున్నాం ఇంటెగ్రేటెడ్ స్కూల్స్ అంశాన్ని ప్రస్తావిస్తూ అభివృద్ధిపై తమ చిత్తశుద్దిని కూడా టిపిసిసి చీఫ్ వివరించారు.

కులగణ గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడు తున్నారు మీరు ఎప్పుడైనా కులగణ ఎప్పుడైనా చేశారా? సకలజనుల సర్వే చేశారు ఆ రిపోర్టు ఎందుకు బయటపెట్టలేదు అని ఆయన ప్రశ్నించారు. మాకు చిత్తశుద్ధి ఉండటం వల్లే మేం కమిటీ వేశాం అని అన్నారు. బహుజన అణగారిన వర్గాల గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని మా ధ్యేయం ఆదిశలోనే మా కాంగ్రెస్ పాలన సాగుతోందని బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గూప్-1 అభ్య ర్థులు పరీక్షను రీషెడ్యూల్ చేయమన్నారని వాయిదా కోరడంలేదని ఆయన చెప్పారు. సాయంత్రంలోగా ఒక నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుతామని తెలిపారు.

అభ్యర్థులు చెప్పిన అంశాలపై అధికారులతో కూడా మాట్లాడుతాను అని ఆయన తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత మాదని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. జివో29 వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని జివో 55 మాత్రమే అమలు చేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు మహేష్‌కుమార్‌తో చర్చల సందర్భంగా పట్టుపట్టినారు. కోర్టు డైరెక్షన్‌వచ్చాకే క్లారిటితో పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు సూచించారు. మొన్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో తప్పులు ఉన్నాయని తెలిపారు.



## కొమురంభీమ్ పోరాటస్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

### గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతిలో మహేష్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** కొమురంభీమ్ పోరాట స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దామని టిపిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఇద్దరు మహానుభావులు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చరిత్రలో ఉంటారని ఆయన కొనియాడారు. గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ ట్రైకేర్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ పొడెం వీరయ్య, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్, ఇ.కిషన్‌నాయక్, గణేష్‌నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళ్ళు అర్పించారు. 84వ వర్ధంతి సందర్భంగా కొమురంభీమ్ పోరాటాలను వారు గుర్తు చేసుకొన్నారు.

**ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలు**

తొలి సంస్కృత కవిగా పిలవబడే వాల్మీకి గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదని ఎక్సైజ్ అడిషన్ కమిషనర్ అజయ్ రావు అన్నారు. గురువారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రావుతో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను నిరుద్యోగులు నమ్మరు

### టిపిసిసి అధికార ప్రతినిధి చలగాని దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ నిరుద్యోగులు కెటిఆర్‌ను నమ్మరని చనగాని దయాకర్ టిపిసిసి అధికార ప్రతినిధి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది నెలలలో 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పదేళ్లలో యూనివర్సిటీలలో ఎందుకు నియామకాలు చేయలేదని నిలదీశారు. జీతాలు అడిగిన ఆశా వర్కర్‌లను లాఠీలతో కొట్టిన విషయం కెటిఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. గ్రూప్ వన్ లీకేజిలో మీ పాత్ర ఉందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పదేపదే చెప్పారు కదా అని ఆయన గుర్తుచేశారు. పదేళ్ళు అధికారంలో ఉండి గ్రూప్ వన్ నిర్వహించలేని దద్దమ్మలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఏంటని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో గురుకులాలను నిర్లక్ష్యం చేశారు. మెడికల్ కళాశాలలో ఇసిజి లేదు కులాలవారిగా విద్యను విభజించి నాశనం చేశారని దుయ్య బట్టారు. తెలంగాణలో అక్రమసంపాదనలతో పెయిడ్ ఉద్యమాలను పెంచి కెటిఆర్ పోషిస్తున్నాడు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు మీరు కారణం కాదా అని నిలదీశారు.

## ప్రతి జిల్లాకు ఎలక్ట్రిక్ సూపర్‌లగ్జరీ బస్సులు

**ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు పెరిగిన డిమాండ్**

**ఇప్పటికే గ్రేటర్ పరిధిలో 6 ఏర్పాటు**

**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్వేందుకు సన్నాహాలు**

**స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక**

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునే దిశగా టీజీఎస్‌ఆర్టీసీ చర్యలు చేప ట్టింది. ఇందులో భాగంగా రాబోయే రెండేళ్లలో భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపై ప్రవేశపెట్టే దిశగా కసరత్తు చేస్తోంది. భవిష్యత్‌లో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుంచి అన్ని జిల్లాలకు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ యోచిస్తోంది. ఇటీవలే జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 35 బస్సులను ప్రారంభించారు. ఇదే తరహాలో ప్రతీ జిల్లాకు నగరం నుంచి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను తిప్పాలని టి ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు డిపోలో 80 నుంచి 100 బస్సులకు ఒకేసారి చార్జింగ్ పెట్టేలా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్‌లో ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సియు, ముషీరాబాద్, హయత్‌నగర్ డిపోల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటితో బస్సులను చార్జింగ్ చేసి నడుపుతుండటంతో టీ ఆర్టీసీకి డీజిల్ భారం అధిక శాతం తగ్గినట్లయింది. దీంతో రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో ఒక్కో డిపోను రూ.100 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 10 ఎలక్ట్రిక్ బస్ డిపోలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కోకాపేట, ఐటీ కారిడార్ వంటి ఎలక్ట్రిక్ బస్ డిపోల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలంటూ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. కాగా, ప్రస్తుతం గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ మొత్తం 2800 బస్సులు నడుపుతుండగా, వాటిలో 40 పుష్పక్ బస్సులతో కలిపి 115 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. 2024 డిసెంబర్ నాటికి 500, 2025లో 1900 ఎలక్ట్రిక్ బస్సులు అవుటర్ లోపల అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. డీజిల్ బస్సులను క్రమంగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. నూతన ఎలక్ట్రిక్ బస్సు డిపోల ఏర్పాటు కోసం పలు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో టీ ఆర్టీసీ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరిపారు.

## ఓయు పోలీసులు తమను అకారణంగా కొట్టారు: సందీప్‌రెడ్డి



తనను పోలీసులు కొట్టారని చూపిస్తున్న సందీప్ రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 17, ప్రభాతవార్త:** తమను ఓ.యూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు అకారణంగా కొట్టారని తార్నాకకు చెందిన ఇంద్రసేనారెడ్డి కుమారులు సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ ఎవరో తమపై ఫిర్యాదు చేస్తేతమను ఇన్స్‌పెక్టర్ పిలిపించాడని దీంతో తాము అకారణంగా ఎందుకు పిలిపించారని చెప్పడంతో తమపై పోలీసులు విచక్షణారహితంగా మొఖంపై, చాతిపై దాడి చేయడంతో పాటు బూతు మాటలు తిట్టారని బాదితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా ఈ విషయంపై ఒయు ఏసీపీ జగన్‌ను వివరణ కోరగా తార్నాకలో స్పోర్ట్స్ స్క్వేర్ గేమింగ్ జోన్ నిర్వహించే ఇంద్రసేనా రెడ్డి అతని కుమారులైన సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామి రెడ్డిలను స్టేషన్‌కు పిలిపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తమను స్టేషన్‌కు ఎలాంటి ఫిర్యాదు లేకుండా పరువు గల తమను ఎందుకు పిలిపిస్తారని పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారని అయితే తమ పోలీసులు, వారికి మధ్య వాగ్వాదం తోపులాట జరిగిందని తెలిపారు. స్టేషన్‌పై ఎలాంటి దాడి జరుగలేదని ఏసిపి వివరణ ఇచ్చారు.

## తెలుగు వర్సిటీ యుజి, పిజి కోర్సుల ప్రవేశ కౌన్సెలింగ్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 17, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యాసంవత్సరానికి యుజి, పీజి కోర్సులకు ఈ నెల 3, 4తేదీల్లో నిర్వహించిన ప్రవేశపరీక్షా ఫలితాలను ప్రకటించడం జరిగిందని, వాటి ఫలితాలను పిఎస్‌టియు. ఆర్గ్; డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ.ఎసి.ఇన్ లలో చూడవచ్చునని, ప్రవేశపరీక్షలో కనీస ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్‌కు అర్హులని విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ, హైదరాబాద్ డైరెక్టర్ డా. బి.రాధ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగుకు హాజరు కావాలని, రిజర్వేషన్ పొందే విద్యార్థులు కులధ్రువీకరణ, ప్రస్తుత సంవత్సర ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో కౌన్సిలింగుకు హాజరు కావాలన్నారు. అదనపు సమాచారం కోసం కౌన్సిలింగ్‌కు ముందు డైరెక్టర్, సెంట్రల్ అడ్మిషన్ కమిటీ వారిని సంప్రదించవచ్చాన్నారు.

**కౌన్సెలింగ్ వివరాలు**

1). ఎంఎ తెలుగు (వరంగల్), 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్ ప్రాంగణం; 2). ఎంఎ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 3). ఎంఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజం, 24 గురువారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 4). ఎంఎ తెలుగు (హైదరాబాద్), 24 గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 5). ఎంఎ జ్యోతిషం, 25 శుక్రవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్.

బిఎఫ్ఎ., ఎంపిఎ డ్యాన్స్, ఎంపిఎ ఫ్లోక్‌ఆర్ట్స్, పీజి డిప్లొమా ఇన్ యోగా, డిప్లొమా ఇన్ లైట్‌మ్యూజిక్, సర్టిఫికెట్ ఇన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సర్టిఫికెట్ ఇన్ యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సులలో అర్హత (ప్రొవిజనల్) పొందిన అభ్యర్థులు 23 నుండి 26వ తేదీలోపు సంబంధిత శాఖల్లో నిబంధనల మేరకు నిర్ణీత ఫీజులను చెల్లించి ప్రవేశం పొందవచ్చు.

కౌన్సిలింగ్/కోర్సుల్లో ప్రవేశాలకు హాజరయ్యే అభ్యర్థులు దిగువ పేర్కొన్న సర్టిఫికెట్లతో 1. ఎస్ఎస్‌సి, 2. ఇంటర్మీడియట్, 3. డిగ్రీ సర్టిఫికెట్, 4. క్యాస్ట్ సర్టిఫికెట్, 5. ఇన్‌కం సర్టిఫికెట్, 6. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, 7. మైగ్రేషన్ సర్టిఫికెట్, 8. గ్యాప్ సర్టిఫికెట్ అండ్ అన్ని సర్టిఫికేట్ల 3 జీరాక్స్ కాపీలు.... 3 ఫోటోలతోసహా హాజరు కావలసి ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

## ఆర్‌జియుకెటి ఇన్‌ఛార్జి విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్

### హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ) ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్స్‌లర్‌గా జేఎన్‌టీయూకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ బాధ్యతలు తీసుకున్నారు. ఆర్‌జీయూకేటీ ఇన్‌ఛార్జ్ వీసీగా గోవర్ధన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. గురువారం హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ క్యాంప్‌న కార్యాలయంలో ప్రొఫెసర్ గోవర్ధన్ ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జ్ వీసీగా వ్యవహరించిన ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్ నేడు(శుక్రవారం) బాసరలోని యూనివర్సిటీలో పర్యటించనున్నారు. నల్గొండ జిల్లాకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. గతంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా రెక్టార్‌గానూ పనిచేశారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్, దేవి రవీందర్, మన్నెరాజు తదితరులు

## ఇందిరమ్మ కమిటీలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

### రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడీల కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు జారీ చేసిన జీవో 33లో ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిల భాగస్వామ్యం లేకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడమేనని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో సర్పంచ్ లేదా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామంలోని కొందరి భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రజలనుంచి ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజాసంక్షేమంకోసం పనిచేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల చిన్నచూపు సరికాదన్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి, ఎంపిపి వంటి ప్రజాప్రతినిధులు లేని కమిటీని వాలంటరీ కమిటీ లేదా కార్యకర్తల కమిటీగానే ఎంపిటిసిల సంఘం భావిస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం దీనిపై పునరాలోచించి ఇందిరమ్మ కమిటీలో ప్రజాప్రతినిధు లందరినీ చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధిలేక పారిశుద్ధ్యం కుంటుపడుతుందని ప్రభుత్వం వెంటనే కులగణన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఉపాధ్యక్షులు మన్నెరాజు, రాష్ట్ర నాయకులు తమన్నగారి సంగన్న, హరిగె అశోక్, మోహన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా కాలేజీలు నడవడం లేదు

### పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించండి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో నాలుగు రోజులుగా రాష్ట్రంలోని సుమారు 1,800 కాలేజీలు బంద్‌ను పాటిస్తు న్నాయని దీంతో దాదాపు 20లక్షలమంది ఇంటర్, డిగ్రీ, పిజివిద్యార్థులకు కాలేజీలకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న 4వేలకోట్ల ఫీజుల బకాయిలను విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఉపమఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు గురువారం ప్రజాభవన్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతనాలుగు రోజులుగా 1800 కాలేజీలు బంద్ జరుపుతున్నాయని ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఉన్నత కోర్సుల్లోకి వెళ్లే విద్యార్థులకు సీట్లు వచ్చినా చదవలేని పరిస్తితి నెలకొందన్నారు. అలాగే కళాశాల యాజమాన్యాల పరిస్థితి సైతం అస్తవ్యస్తంగా మారి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, భవనాలకు అద్దెలు, కరెంట్‌బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో భవనాల యజమానులు సైతం ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని కనీసం రోజువారి నిర్వాహణ చేసే పరిస్థితి లేదన్నారు. కావున ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే తప్పా కళాశాలలు నిర్వహించలేని పరిస్థితుల్లో బంద్‌కు పిలుపునిచ్చిటన్లు తెలిపారు. కావున డిప్యూటీ సిఎం చొరవతీసుని కాలేజీలకు ఫీజుల బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీల యాజమాన్యాల అధ్యక్షులు సూర్యనారాణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌రెడ్డి, నరసింహ యాదవ్, రమేష్‌గౌడ్, గొరిగె మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## అద్దెలు చెల్లించడం లేదని తరగతులు బంద్ చేస్తే చర్యలు

### ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల బకాయిల బాధ్యత మాదే

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల అద్దెలు చెల్లించడం లేదని తాళలు వేసి తరగతులు బంద్ చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేడెం లింగమూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని..బకాయిలు చెల్లించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాలేజీలు మూసి వేసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టె కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అద్దె బకాయిల కోసం రూ.వంద కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ గత ప్రభుత్వం వందల కోట్లు పెండింగ్‌లో పెట్టింది ప్రతిదీ చెల్లిస్తామన్నారు. 5 వేల కోట్లతో 29 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్‌లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలలో ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్ నిర్మించడానికి స్థల సేకరణ చేస్తే నరెండో దశలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సమర్థవంతంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ నాలుగు దశల్లో చేయని వారు రూ.2 లక్షల రుణమాఫీపై మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని రూ.2 క్షల పైన ఉన్న వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు పొందేలా చూడాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

### సిపిఐ నిరసన దీక్షలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉపా చట్టానికి మోదీ ప్రభుత్వం మరింత విషపు కోరలు పెంచిందని విమర్శించారు. వికాలాంగుడైన సాయిబాబాపై దుర్మార్గమైన కేసులు పెట్టి పదేళ్లు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టాన్ని నిర్భంధంగా అమలుచేస్తూ ఉంటే ప్రజాస్వామ్యం ఎక్కడ కొనసాగుతుందని ప్రశ్నించారు. గౌరీ లంకేష్ వంటి వాళ్లను ఫాసిస్టు శక్తులు చంపేస్తున్నాయని, వరవరరావు పరిస్థితి ఘోరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని, దేశంలో నియంతృత్వం ఉన్నంత వరకు కమ్యూనిస్టులను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామిక వాదులంతా ఒకే వేదిక మీదకు వచ్చి మోదీ మెడలు వంచి, ఉపా చట్టం రద్దు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ ప్రొఫె సర్ సాయిబాబా మర ణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉపా దుర్మార్గమైన చట్టమని, ఉపా చట్టంలో అరెస్ట్ అయిన వారిలో మూడు శాతం మాత్రమే నేరాలు నిరూపించారని, 97 శాతం నిరూపణ కాలేదని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం చేసిన కక్షనే అన్నారు. దేశంలో ఉపా చట్టం ఉంటే ప్రజాస్వామ్యం ఉండదని, ఉపా చట్టం రద్దు అయ్యేంత వరకు పోరా డాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ మాట్లాడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపా చట్టం కింద కేసులు పెడుతున్నారని అన్నారు. ఉపా చట్టంతో ప్రజాస్వామిక వాదులందరూ భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉపా చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో సీపీఐ నేతలు వి.ఎస్.బోస్, బొమ్మగాని ప్రభాకర్, ఏ.రవీంద్రా చారి, పి.ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి, కే.యా దగిరి, బి.స్టాలిన్, ఎం.ఆదిరెడ్డి, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ నాయకులు భల్లా రవి, మానవ హక్కుల సంఘం నాయకులు అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### ప్రభుత్వమే సరుకులను సరఫరా చేయాలి

### ప్రభుత్వానికి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకుల పాఠశాలలన్నింటికీ సొంత భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అలాగే గురుకులాలకి ప్రభుత్వమే సరుకులను సరఫరా చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకి అద్దె చెల్లించకపోవడంతో యజమానులు హాస్టల్స్‌కి తాళాలువేసి మూసివేశారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు. వెంటనే మూసివేసిన గురుకుల భవనాలు తెరిపించి విద్యార్థుల చదువులకి ఆటంకం కలగకుండా నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ కూడా గురుకులాలకి స్వంత భవనాల నిర్మాణాలను చేపట్టలేదన్నారు. అద్దె భవనాలకి సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె చెల్లించకపోవడంతో.. యజమానులు విద్యార్థుల భవిష్యత్‌ను చూడకుండా గురుకుల భవనాలకి తాళాలు వేశారని అన్నారు.

## రాడార్ సెంటర్‌కు అనుమతులు ఇచ్చిందే కెసిఆర్ సర్కార్: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** రాడార్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందే బిఆర్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వాళ్లు దిగిపోయే నాటికి అన్ని పర్మిషన్లు తీసుకున్నారని తెలిపారు. దేశ భద్రతను కూడా రాజకీయాలు ముడిపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. గురువారం సాయంత్రం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశ భద్రతను వ్యతిరేకిస్తే వాడు కసబ్ కంటే హీనుడు అని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. లక్షల ఎకరాలు కాలుష్యం చేయాలని చూసిన వాళ్లు రాడార్ సెంటర్ గురించి మాట్లాడుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. దేశ ప్రయోజనాల కోసం పెట్టే ప్రాజెక్టును ఎలా అడ్డుకుంటారని ఆయన ప్రశ్నించారు. 12లక్షల చెట్లు పోతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వందలు వేలల్లోనే చెట్లు పోతున్నాయని, ఆ చెట్లకు ఐదింతలు మొక్కలు నాటుతారని తెలిపారు. దామగుండంలో ఏర్పాటు చేసేది వెరీ లోఫ్రీక్వెన్సీ సిస్టమ్ అని,దాని రేడియేషన్ ఏమి అంతా ప్రమాదకరంగా ఉండదన్నారు. ఇలాంటిదే తెలంగాణ పక్క రాష్ట్రం తమిళనాడులో కూడా ఉందని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్‌ను నేవీ ఇక్కడ నెలకొల్పుతోంది.

## భర్తతోపాటే నా అంత్యక్రియలు జరపండి

### ఆర్మీలో భార్యాభర్తలు ఒకేరోజు ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత వైమానికదళ ఆర్మీ అధికారులైన భార్యా భర్తలు ఒకే రోజున వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తనభర్తతోపాటు తన మృతదేహానికి కలిపి ఒక్కచోటనే అంత్యక్రియలు నిర్వహించాలని ఆ ఆర్మీ అధికారిణి అయిన భార్య తన ఆత్మహత్యాలేఖలో పేర్కొంది. ప్రేమ వివాహంచేసుకున్న ఈ జంట ఆత్మహత్యకు పాల్పడటంపై పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. బీహార్‌లోని నలంద జిల్లాకు చెందిన 32 ఏళ్ల దీనదయాళ్‌దీప్,ఐఎఫ్‌లో ఫ్లైట్ లెఫ్టినెంట్. ఉత్తరప్రదేశ్ ఆగ్రాలోని ఖేరియా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో విధుల్లో ఉన్నాడు. రాజస్థాన్‌కు చెందిన ఆర్మీ కెప్టెన్‌రేణు తన్వర్ ఆగ్రాలోని మిలిటరీ ఆసుపత్రిలోపనిచేస్తోంది. మిలిటరీకి చెందిన ఇద్దరూ ప్రేమ వివాహంచేసుకున్నారు. ఆగ్రా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ క్వార్టర్‌లో నివసిస్తున్నారు. ఈనెల 14వ తేదీ సోమవారం రాత్రి సహోద్యోగులతో కలిసి డిన్నర్‌చేసిన ఫ్లైట్ లెఫ్టినెంట్ దీనదయాళ్ దీప్ తన క్వార్టర్స్‌కువెళ్లి నిద్రించాడు. మరునాటు నిద్రనుంచి లేవకపోవడంతో ఎయిర్‌ఫోర్స్ అధికారులు తలుపులు పగులగొట్టి వెళ్లిచూస్తే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయింది. దీనితో ఆగ్రాపోలీసులకు సమాచారం అందడంతోకేసునమోదుచేస్తున్నారు. అతడివద్ద ఎలాంటి నోట్ లభించలేదని తెలిపారు. మరోవైపు దీప్ భార్య అయిన ఆర్మీ కెప్టెన్ రేణు తన్వర్ తన తల్లి కొళ్ళకు వైద్యచికిత్సకోసం సోదరుడు సుమిత్‌తోకలిసి అక్టోబరు 14న ఢిల్లీ చేరుకుంది. ఆర్మీకంటోన్మెంట్ గెస్ట్‌హౌస్‌లో బసచేసారు. తల్లి సోదరుడు ఢిల్లీ ఎయిమ్స్‌కువెళ్లగా కంటోన్మెంట్ గెస్ట్‌హౌస్‌లో ఒంటరిగా ఉన్న రేణుతన్వర్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

## రేవంత్ లోపభూయిష్ట విధానాలతో విద్యార్థులకు ఇబ్బందులు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 17:** సిఎం రేవంత్ లోపభూయిష్ట విధానాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. పరీక్షలు రాస్తామో, రాయలేమోనన్న బాధలో వారు ఉన్నారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ ప్రభుత్వ విధానాలతో రైతులు,యువకులతో పాటు అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నవంబర్ 5న ధర్నా చేస్తున్నామని ఆటో డ్రైవర్లు చెప్పారని పేర్కొన్నారు. కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చివేస్తున్నారని కొంత మంది వచ్చి ఫిర్యాదు చేశారని కెటిఆర్ తెలిపారు.

## సూర్యచంద్రులున్నంత వరకు మహర్షి వాల్మీకి అజరామరం

### రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్

### అధికారికంగా వైభవోపేతంగా వాల్మీకి జయంత్యుత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 17, ప్రభాతవార్త :** ఆదికవి, రామాయణ కావ్యాన్ని రచించి తరతరాలకు అందించిన మహానుభావుడు మహర్షి శ్రీవాల్మీకి అని రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ గోపుశెట్టి నిరంజన్ అన్నారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతులశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం మహర్షి శ్రీవాల్మీకి జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిరంజన్, గౌరవఅతిథులు జ్యోతి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ మహర్షి శ్రీవాల్మీకి జయంతోత్సవ కమిటీతో కలిసి శ్రీవాల్మీకి చిత్ర పటానికి పుష్పాంజలితో ఘన నివాళులర్పించించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో సూర్యచంద్రులున్నంత వరకు వాల్మీకి అజరామరంగా మానవ హృదయాల్లో నిలిచేవుంటారని వాల్మీకి చరిత్ర, మహత్యాన్ని వివరించారు. వాల్మీకి బోయ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాధకబాధకాలను సీఎం, జూపల్లి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి తప్పక పరిష్కా రానికి కృషిచేస్తానని హామీనిచ్చారు.కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఇటీవల ఒక నిర్ణయం తీసుకుందని, స్థానిక సంస్థలు పంచాయతీ ఎన్నికలకు ముందే రాష్ట్రంలో కులగణన అంటే అన్నికులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ సమగ్ర విశ్లేషణ అని, ఇది వారంలో మొదలవుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయం, హైకోర్టు సూచనమేరకు ఇది డిసెంబరు 9లోగా పూర్తవ్వాలన్న లక్ష్యమని తెలిపారు. బిసి రిజర్వేషన్లు ఓటరు లిస్టు ఆధారంగా నిర్ణయించి పంచాయతీ ఎన్నికలకు పోవాలనే ప్రయత్నమన్నారు. సమాజంలో ఏకులం ఏ సంఖ్యలో ఉన్నారు? సామాజిక, ఆర్థిక, రాజకీయంగా వారి పరిస్థితి ఏమిటన్నది సమగ్ర సర్వేచేస్తే తెలిసే అవకాశముందని చెప్పారు. రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బంది పరిస్థితున్నా సమగ్రంగా సర్వేచేద్దాం.... స్థితిగతులు తెలుసుకుందామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమావేశంలో అన్నారని పేర్కొన్నారు. ఈ సర్వేకింద సంబంధిత అధికారులు ప్రతీఇంటికీ ప్రశ్నావళిని తీసుకురావడం జరుగుతుందని, దీన్ని ఆషామాషీగా తీసుకోకుండా అన్నివిషయాల్లో వారికి సరైన పూర్తిసమాచారం అందించి సహకరించాలని మనవి చేశారు. ముమ్ముందు తీసుకునే నిర్ణయాలన్నీ, అవకాశాలు అన్నీ సర్వేలోని వివరాలకు అనుగుణంగా ఒక డాక్యుమెంట్‌గా జరుగుతుందని గుర్తెరగాలని, జాగ్రత్తగా మెలగాలని నిరంజన్ స్పష్టం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్య

**హైదరాబాద్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** అంబర్‌పేట ప్రాంతంలోని చిలుకా నగర్ ప్రాంతానికి చెందిన హోంగార్డు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పంజాగుట్ట ఏసీపీ కార్యాలయంలో హోంగార్డుగా పనిచేస్తున్న రమణ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు న్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## పత్తి విక్రయాలకు వాట్సాప్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** ఆ పత్తి రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు, సంబంధిత సొమ్ము చెల్లింపు స్థితిని ట్రాక్‌నచేయడానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సంయుక్తంగా వాట్సాప్ చాట్‌తోపాటు, వర్చువల్ అసిస్టెంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాయి. పత్తి రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా సేకరణ ప్రక్రియను, చెల్లింపులను వాస్తవ పరస్థితులును తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. రైతులు తమ ఫోన్ నెంబరు నుండి పర్చువల్ అసిస్టెంట్‌కు హాయ్ అని సందేశాన్ని పంపించాలి. అర్హత తనిఖీ, అమ్మకాల సమాచారం, తక్‌పట్టీ వివరాలు మరియు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే జాప్యం వంటి ఎంపికలతో జాబితా కనపిస్తుంది. పత్తి ఉత్పత్తిపై సర్వే నిర్వహిస్తూ వ్యవసాయ శాఖ రైతుల మొబైల్ నంబర్‌తో పాటు, ఎంత పంట, దిగుబడి వచ్చిందనే వివరాలను ఈ వర్చువల్ అసిస్టెంట్‌లో పొందుపరచారు.

# ఇళ్లు, భవనాల్లో ఇంకుడుగుంత తప్పనిసరి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని కాపాడేందుకు, ఇంటింటా ఇంకుడు గుంతలు తవ్వించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలు, జిహెచ్ఎంసి స్థాయి కమిటీలు విస్తృత చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటిని పొదుపు చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీలకు మార్గదర్శకాలు విడుదల చేస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

నీటి వృధాను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను నిర్దేశిస్తూ ఈ యేడాది మార్చి నెలలో హైకోర్టు చేసిన ఆదేశాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థాయి కమిటీ, జిల్లా, జిహెచ్ఎంసి స్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఇది వరకే ఏర్పాటు అయ్యాయి. వీటికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశారు. భూగర్భజలాల పెంపు, వర్షపు నీటి నిల్వకు రాష్ట్ర స్థాయిలో అనుసరించాల్సిన విధానాల రూపకల్పన, నీటి పొదుపునకు నిర్దేశించిన పతకాల పురోగతిని ఎప్పటికప్పుడు, పర్యవేక్షించడం, ఈ పథకం విజయవంతం అయ్యేలా చూడటం తదితరాలు ఉన్నతస్థాయి కమిటీలకు అప్పగించారు. కొత్త, పాత భవనాలు అన్నింటిలోనూ ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టడం, సహజ సిద్దమైన చెరువులు, చెరువు కుంటల వంటి వాటిని సంరక్షించి పునరుద్దరణ చేయడం. అక్రమంగా బోర్లు తవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవడం తదితరాలు జిల్లా కమిటీలకు అప్పగించారు. నీటి నియంత్రణ విధానాలు పాటించని వారికి జరిమానా విధించడం, గృహ, వ్యాపార, పారిశ్రామిక భవనాల్లో వర్షపునీటి నిల్వను తప్పకుండా పాటించేలా చూడటం, వర్షపు నీటిని సమర్థంగా ఒడిసిపడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వం తరుపున మంచి ప్రోత్సాహకాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు జిహెచ్ఎంసి స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు.

భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టడానికి రాష్ట్ర స్థాయిలో అనుసరించే విధానాలను రూపొందించి సమర్థంగా అమలు చేయడం, నీటి పొదుపునకు సంబంధించి ప్రాథమిక ముసాయిదా రూపొందించడం, ఇప్పటికే ఉన్న చట్టాలను అవసరం మేరకు సంస్కరణలు చేపట్టడం, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఒకే విధమైన పద్దలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అనుసరించేలా చూడటం. భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టడానికి రాష్ట్రస్థాయిలో అనుసరించే విధానాలను రూపొందించి సమర్థంగా అమలు చేయడం, నీటి పొదుపునకు సంబంధించి ప్రాథమిక ముసాయిదా రూపొందించడం, ఇప్పటికే ఉన్న చట్టాలకు అవసరం మేరకు ససంస్కరణలు చేపట్టడం తదితరాలు రాష్ట్ర స్థాయి ఉన్నత కమిటీ చేయాల్సిన పనులుగా పేర్కొన్నారు.

నీటి పొదుపుకు నిర్దేశించిన పథకాల పురోగతిపై నిరంతరం పర్యవేక్షించి, ఈ పథకం విజయవంతం అయ్యేలా ప్రగతి సూచికలు అమలు చేయడం, వాల్టాతో పాటు ఇతర చట్టాలను పారదర్శకంగా అమలు చేయడం, జిల్లా స్థాయి పర్యవేక్షణ వంటి కమిటీలు చేయడం, భూగర్భ, ఉపరితర జలాల వాడకాన్ని అవసరాలమేరకు వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందించడం, నీటి నియంత్రణ పద్దతులపై దశల వారీగా నివేదికలు రూపొందించడం, ఇప్పటికే ఉన్న వాటి పనితీరు మెరుగుపరచడం, అవసరమైన చోట్ట కొత్త ఇంకుడు గుంతల నిర్మాణం అన్నాయి.

ఇక జిహెచ్ఎంసి పరిధిలో నీటి వృధాను తగ్గించి, యాజమాన్య పద్దతి పద్దతులను మెరుగుపరచడం, పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రజలు నీటి పొదుపు చేసేలా చూడటం, అన్ని కొత్త, పాత, నిర్మాణాల్లో ఇంకుడుగుంతల నిర్మాణాలు ఉండేలా చూడటం. ఇప్పటికే ఉన్న నీటి వనతులను అవసరాలమేరకు పునరుద్దరణ చేయడం, వర్షపు నీటిని సమర్థంగా ఒడిసి పడుతున్న వారిని గుర్తించి పెద్ద ఎత్తున ప్రోత్సహకాలు ఇవ్వడం, నీటి పొదుపునకు సంబంధించి అందు బాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించడం, లక్ష్యాలను సమర్థవంతంగా చేరుకున్న పథకాలను భవిష్యత్తు అవసరాల కోసం రికార్డుల్లో నమోదు చేయం, మూడు నెలలకు ఒకసారి నివేదికలు రూపొందించి రాష్ట్ర కమిటీకి పంపించేలా చర్యలు తీసుకోవాలంటూ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలి

### విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, కమిషనర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఈ నెల 21 నుంచి 27 వరకు రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. 563 పోస్టులకి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్న నేపథ్యంలో .. పరీక్షలు జరగనున్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతోపాటు కమిషనర్లతో సీఎస్ శాంతి కుమారి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ మహేందర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్, డీజీపీ జితేందర్, ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్‌లు పాల్గొన్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి 34,383 మంది హాజరు కానున్నారని.. వారి కోసం మూడు జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు సీఎస్ తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల వద్ద ఎలాంటి అవక తవకలు, అవాంఛ నీయమైన సంఘ టనలు జరగకుండా గట్టిబందోబస్తు ఏ ర్పాటు చేసినట్టు తె లిపారు.



సీనియర్ అధికారులతో పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్లు నేరుగా పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని.. సంబంధిత పోలీస్ కమిషనర్లు కూడా తగు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప సంఘటనలు జరగకుండా అత్యంత అప్రమత్తంగా పరీక్షలను నిర్వహించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2011 తరువాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఇప్పుడే జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని సంవత్సరాల అనంతరం జరిగే ఈ పరీక్షల నిర్వహణలో ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకి సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ సవాలుతో కూడుకున్నదని తెలిపారు.

అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి మొత్తం 46 కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 85 శాతం మంది అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు.

## తెలంగాణలో సమృద్ధిగా నీరున్నా జలవిద్యుత్ పెంచలేని జెన్‌కో

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో జల విద్యుత్ ఉత్పాదనకు జలాశయాల్లో నిండుగా జలాలు ఉన్నా జెన్‌కో అధికారుల ఉదాసీనత అడ్డుపడుతోన్నది. నాగార్జున సాగర్ జలాశయంలో 312 టిఎంసి నీరు నిలువ ఉంది. మరోవైపు అక్టోబరు మూడోవారంలో కూడా 76వేల క్యూసెక్కులకు పైగా జలాలు ఎగువ నుంచి వస్తుండటంతో గేట్లు తెరిచి కిందికి 34వేల క్యూసెక్కుల నీరును వదిలిపెడుతున్నా జెన్‌కో మాత్రం పూర్తి సామర్థ్యంతో తన ఎనిమిది జలవిద్యుత్ యూనిట్ కేంద్రాలకు పనికల్పించడంలేదు. నాగార్జున సాగర్‌లోని జలవిద్యుత్ కేంద్రం రెండో యూనిట్‌లో రోటర్ స్పైడర్ సాంకేతిక సమస్యల తలెత్తి గత సంవత్సరం కాలంగా పనిచేయడం లేదు. జపాన్ నుంచి సాంకేతిక పరికరాలు తీసుకొని వచ్చి దానిని మరమ్మతు చేయడానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా విద్యుత్ ఉత్పత్తి ఆ యూనిట్ నుంచి చేసుకోలేక పోతున్నాం. నాగార్జునసాగర్‌లోని ఎనిమిది యూనిట్లు పనిచేస్తే రోజుకు 800మెగా వాట్లు ఉత్పత్తి అవుతుంది. ఒక్కో యూనిట్ నుంచి రోజుకు 100మెగావాట్ల విద్యుత్ ఉత్పతి జరుగుతుంది. ఈ యేడాది వర్షాలు దంచి కొట్టడంతో కృష్ణనదిపై ఉన్న జలాశయాలు జలకళతో నిండి ఉన్నాయి.

నైరుతి రుతువనం ఆరంభంలో కొంత శ్రీశైలం వరకు మాత్రమే వరద వచ్చింది. జూలై చివరి వారం నాగార్జునసాగర్‌లోకి పెద్ద ఎత్తున వరద వచ్చి చేరడం ప్రారంభమైంది. ఆగస్టు5న తొలి సారి ఈ యేడాది క్రస్ట్‌గేట్లు ఎత్తారు . అంతకు ముందేజూలై చివరి వారంలో విద్యుత్ ఉత్పతి మొదలు పెట్టారు. సుమారు 79రోజులుగా ఎన్ఎస్‌పిలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. సుమారు 8000మెగావాట్లు ఈ యూనిట్ పనిచేయకపోవడంతో పొందలేక పోయాం. విద్యుత్ అవసరాలు తీర్చుకొనేందుకు సరైనంత ఉత్పాదన చేసుకోలేని దుస్థితిలో ఉంటే అవకాశాలు ఉండి సద్వినియోగం చేసుకొని నిర్లక్ష్యం జెన్‌కో అధికారులలలో కనపడుతోన్నది. జెన్‌కో అధికారులు ఉదాసీత కారణంగా విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఇప్పటికైనా జల విద్యుత్ కేంద్రాల మరమ్మతులపై తెలంగాణ ప్రభుత్వం చొరవతీసుకోవాల్సిన అవసరం ఉంది. జలవిద్యుత్ ఉత్పాదన సమర్థవంతంగా వినియోగం లోకి తీసుకొచ్చేందుకు జపాన్ నుంచి పరికరాలు సాంకేతిక నిపుణుల సహాయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## బంద్ విరమించిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు

### ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదలకు ప్రభుత్వం అంగీకారం

### ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన టిపిడిఎంఎ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో.. గత నాలుగు రోజులుగా బంద్ నిర్వహిస్తున్న ప్రైవే టు కాలేజీల యాజమాన్యాలు బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రకటించాయి. పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలు గత నాలుగు రోజులుగా బంద్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. బంద్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలంగాణ ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కాలేజీల యాజమాన్యాల సంఘంతో చర్చలు జరిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యాద రామకృష్ణ, ఏ పరమేశ్వర్, సుభాష్‌రెడ్డి, నరేందర్ రెడ్డి,రామారావు, భాస్కర్ రావు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడం కోసం ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని.. ఈ నేపథ్యంలో బంద్‌ను విరమించుకోవాలని బుర్రా వెంకటేశం సంఘం నాయకులను కోరారు. ఫీజు బకాయిలను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తరపున హామీ ఇచ్చినట్టు సంఘం నేతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటమీద గౌరవంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌ను విరమించుకుంటున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 2021-22లో 20 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుండగా.. 2022-23లో 70 శాతం.. 2023-24 విద్యా సంవత్సరంలో పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని సంఘం నాయకులు తెలిపారు. గత 10 నెలలుగా తమ కాలేజీలకి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం సుమారు రూ. 1200 కోట్ల మేరకు టోకెన్లను జారీ చేశారని.. కానీ నిధులను మంజూరు చేయలదన్నారు. టోకెన్లను ఇచ్చిన రూ. 1200 కోట్లను వెంటనే విడుదల చేసి వ్యవస్థలో భాగస్వాములైన దాదాపు 13 లక్షల మందిని ఆదుకోవాలని ప్రభుత్వానికి సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో జరిపిన చర్చల సందర్భంగా ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయనున్నట్టు చెప్పడంతో .. కాలేజీల బంద్‌ను విరమించుకుంటున్నట్టు తెలిపారు.

## నేటి నుంచి హైదరాబాద్‌లో 'ప్రో కబడ్డీ లీగ్'

### గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహణ

### తెలుగు టైటాన్స్-బెంగళూర్ బుల్స్ మధ్య తొలిమ్యాచ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ప్రోకబడ్డీ లీగ్ (పికెఎల్) సీజన్ 11 హైదరాబాద్‌లో శుక్ర వారం ప్రారంభం కానుంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్ జట్ల మధ్య జరిగే ఉత్కంఠభరితమైన ఓపెనింగ్ లీగ్‌తో టోర్నీ ప్రారంభించనున్నట్లు పికెఎల్ లీగ్ కమిషనర్, అనుపమ్ గోస్వామి తెలిపారు. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ జట్ల కెప్టెన్లతో కలిసి టోర్నీ వివరాలు వెల్లడించారు.



నగరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జట్ల కెప్టెన్లు

ఈసందర్భంగా గోస్వామిమాట్లాడుతూ మోటాతో తమ భాగస్వామ్యం ఫలితంగా పికెఎల్ కెప్టెన్లు, ప్రముఖ సృష్టికర్తల బృందంతో మ్యాచ్ నిర్వహించడం అత్యంత ఉత్తేజకరమైన క్షణాల్లో ఒకటి అన్నారు. ఈసారి పికెల్ త్రీసిటీ ఫార్మట్‌కి తిరిగి వస్తుందని మొదటగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో అక్టోబర్ 18నుంచి నవంబర్ 9వరకు జరుగుతుందని రెండో దశ కోసం నోయిడా ఇండోర్ స్టేడియంకు తరలించ బడు తుందన్నారు. అలాగే నవంబర్ 10 నుంచి డిసెంబర్ 1వరకు మూడో అంచె పోటీలు పూణేలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిసెంబర్ 3నుంచి 24వరకు నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలుగు టైటాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్, బెంగళూర్ బుల్స్ కెప్టెన్ షర్దీప్ నర్వాల్, హర్దిక్ బంగా, సిదాంథ్ సర్వేర్, అశిష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులను అందజేస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

## రక్షణ రంగానికి విశేషంగా కృషి చేసిన మహనీయులు డా.సూరి భగవంతం

### త్రిపున గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 17, ప్రభాతవార్త:** దేశ రక్షణ రంగానికి విశేషంగా కృషి చేసిన మహనీయులు డా. సూరి భగవంతం అని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. డా. సూరి భగవంతం 115వ జయంతి కార్యక్రమం డా.సూరి భగవంతం ఫౌండేషన్ ఆద్వర్యంలో గురువారం సాయంత్రం ఒ.యూ దూరవిద్యాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, గౌరవ అథితులుగా డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ జి.సతీష్‌రెడ్డి, ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ హాజరయ్యారు. గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ డా. సూరి భగవంతం ఒ.యూ ఖగోళ శాస్త్ర,భౌతిక శాస్త్రం తధిరత రంగాల్లో పరిశోధనలపై దృష్టి సారించార న్నారు. దీంతో పాటు ఆయన రక్షణ ప్రయోగ శాలల స్థాపనకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించడం, సైబర్ నేరాలను తగ్గించడానికి అర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ, మెషిన్ లెర్నింగ్, అభివృద్ది చేయడంపై శాస్త్రవెత్తలు కృషి చేయలన్నారు. డా. జి సతీష్ రెడ్డి మాట్లా డుతూ డా.సూరి భగవంతం మహోన్నతమై వ్యక్తి అని కొనియాడారు. డీఆర్ డీవో డీజీగా ఆయన అనేక రక్షణ పరిశోదన రంగాలకు సహరించారని కొనియాడారు. బెంగుళూరు, విశాఖపట్నంతధితర ప్రాంతాల్లో 25 కంటే ఎక్కువ ల్యాబ్‌లను స్థాపించారని గుర్తు చేశారు. డా. సూరి భగంతం ఎక్సలెన్స్ అవార్డును ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ.బీఎస్ మూర్తి, డీఆర్‌డీవో విశిష్ట శాస్త్రవేత్త రాజాబాబు, డా. ప్రకాష్, రవీ. ఛైర్మన్ మోచర్ల శశిభూషన్లకు అవార్డులను అందజేశారు.

## కోహినూర్ పాలఉత్పత్తి సంస్థపై ఎస్‌ఒటి దాడులు

### అదుపులో సంస్థ యజమాని గజేందర్‌సింగ్

**హైదరాబాద్ (బోడుప్పల్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు ప్రాంతంలోని ఫిర్జాదిగూడలో ఉన్న కోహినూరు సంస్థపై గురువారం ఎస్‌ఓటి సోదాలు నిర్వహించింది. కోహినూర్ పాల ఉత్పత్తి సంస్థపై ఎస్ఓటి దాడులు చేపట్టి నఖిలీ పాల ఉత్పత్తులను స్వాదీనం చేసుకున్నారు. నకిలీ పాలు, పన్నీరు. బట్టర్, పెరుగు తయారీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కోహినూరు సంస్థ ముడి సరుకులతో పాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కోహినూరు సంస్థ యజమాని గజేందర్ సింగ్‌ను ఎస్‌ఓటీ అదుపులోకి తీసుకున్నారు. సుమారు 300 కిలోల పన్నీరు స్కిమ్డ్ మిల్క్ పౌడర్ స్వాదీనం చేసుకున్నారు. కెమికల్‌తో కళాఖాన్ స్వీటు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. వనస్పతి, పామాయిల్‌తో కలిపి కళాకాన్, పన్నీరు, పాలు తయారు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పాల ఉత్పత్తుల కోసం పెద్ద ఎత్తున నిలువ చేసిన ముడి సరుకులను స్వాదీనం చేసుకున్నారు. కోహినూర్, శ్రీకృష్ణ బ్రాండ్‌లతో బేగం బజార్ సెంటర్‌లలో పలు టీస్టాళ్లు, 50హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హౌజ్‌లకు గజేందర్ సింగ్ అనే వ్యాపారి ఈ నఖిలీ పాలను సరఫరా చేస్తున్నాడు. పాలతో పాటు పెరుగు, వెన్న, ఐస్‌క్రీమ్ కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్న ఎస్ఓటీ పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు.



ఆందోళన నిర్వహిస్తున్న గ్రూప్-1 అభ్యర్థులు

## గాంధీనగర్‌లో మళ్లీ రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

### పోలీసుల అరెస్టులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 17, ప్రభాతవార్త:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల రాసే అభ్యర్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ఒకవైపు హైకోర్టు ఇచ్చిన తీర్పు, జారీ చేసిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న తరుణంలో మరోసారి అభ్యర్థులు గురువారం రోడెక్కారు. గత రాత్రి అశోక్‌నగర్‌లో పెద్దసంఖ్యలో అభ్యర్థులు రోడ్డుపైకి వచ్చిన ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ పరీక్షలు రాసే అభ్యర్థుల ఆందోళన గురువారం కొనసాగించారు. అశోక్‌నగర్‌తో పాటు గాంధీనగర్‌లోని కెనరా బ్యాంక్ పార్కు వద్ద వందల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారు. గతంలో జరిగిన ప్రిలీమ్స్ పరీక్షల్లో తప్పులకు సంబంధించి జీవో 29 సవరించిన తర్వాతే పరీక్షలను నిర్వహించాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జి.రాంబాబు నేతృత్వంలో ఎస్ఐలు ప్రసాద్‌రెడ్డి తదితరల పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు అభ్యర్థులను అదుపులోకి తీసుకున్నారు. గత రాత్రి అశోక్‌నగర్ చౌరస్తాలో అభ్యర్థులు అశోక్‌నగర్ చౌరస్తా ఆందోళన చేయడంతో పెద్దఎత్తున్న ఉద్రిక్తంగా మారడంతో చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

18-10-TERA PAGE 8F:18-10-TERA PAGE 8F.qxd 10/17/2024 9:17 PM Page 1



# 'అఖండ 2 తాండవం' టైటిల్ థీమ్ రిలీజ్



ఇండియన్ సినిమాలో మోస్ట్ క్రేజీయస్ట్ కాంబినేషన్- గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను-సింహా, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న తర్వాత నాల్గవసారి కలిసి పని చేయనున్నారు. వీరి కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి చిత్రం అంచనాలను మించింది. ఎన్‌బికెకి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా వారి గత చిత్రం అఖండ చాలా బాక్సాఫీస్ రికార్డులను బద్దలుకొట్టింది. హిందీ డబ్బింగ్ వెర్షన్ ఉత్తరాది ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందింది.

ఎం తేజస్విని నందమూరి సమర్పకురాలిగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీచంద్ అచంట నిర్మించనున్న న్యూ మూవీ బిబి4 అఖండ చిత్రానికి సీక్వెల్, దీనికి అఖండ 2 అని టైటిల్ పెట్టారు. ఇది బాలకృష్ణ, బోయపాటి ఇద్దరికీ మేడిన్ ఇండియా మూవీ. అద్భుతంగా డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ డివైన్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంది. టైటిల్ ఫాండ్ స్ఫటిక లింగం, ఒక శివ లింగాన్ని కలిగి ఉంది. ఇది డివైన్ ఇంపార్టెన్స్‌ని సూచిస్తుంది. టైటిల్‌తో పాటు పవర్ ఫుల్ క్యాప్షన్-తాండవం, రెండు డమరుకంలు చుట్టు ముట్టబడి, శివ నృత్యాన్ని సూచిస్తున్నాయి. బ్యాక్ డ్రాప్‌లో హిమాలయాలు భక్తి వాతావరణాన్ని ఎలివేట్ చేస్తున్నాయి. టైటిల్ పోస్టర్ సీక్వెల్ మరుపురాని గూస్‌బంప్-మూమెంట్స్‌తో ఎపిక్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తోందని సూచిస్తుంది. మొత్తం కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో అఖండ్2 ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు తేజస్విని కెమెరా స్విచాన్ చేయగా, బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. బాలకృష్ణను లార్జర్ దేన్-లైఫ్ క్యారెక్టర్స్‌లో ప్రెజెంట్ చేయడంలో బోయపాటి దిట్ట. ఎన్‌బికెని వెరీ కమాండింగ్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయడానికి యూనివర్సల్ అప్పీల్‌తో పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను రాశాను బోయపాటి. ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అఖండ2 హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మించబడుతుంది. ఇది బాలకృష్ణ, బోయపాటి ఇద్దరికీ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీగా నిలుస్తోంది.

# ఆడియన్స్‌కు నచ్చే మూవీ 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా పొట్టేల్. ఈ చిత్రంఒ అజయ్ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. పొట్టేల్ అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**పొట్టేల్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

డైరెక్టర్ సాహిత్‌తో ఇంతకుముందు సవారి అనే సినిమా చేశాను. అందులో పాటలు మంచి హిట్ అయ్యాయి. సినిమా కూడా బాగానే రీచ్ అయింది. సాహిత్ చాలా కొత్త థాట్స్‌తో వస్తాడు.

**ఇందులో మ్యూజిక్ ఇంపార్టెన్స్ ఎంతలా ఉంటుంది?**

రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో అంబాజీ పేట లాంటి సినిమాలు చేశాను. కానీ పొట్టేల్ డిఫరెంట్. ఏదో సినిమాకి రీ రికార్డింగ్ చేసినట్లు ఉండదు. సిచువేషన్ నుంచి మ్యూజిక్ క్రియేట్ అవుతున్నట్లుగా ఉంటుంది.

**మీ సినిమాల్లో ఎక్కువ లిరికల్ ఇంపార్టెన్స్ ఉంటుంది కదా?**

నా సాంగ్స్‌లో లిరిక్స్ బాగా వినపడతాయని దాదాపు లిరిక్ రైటర్స్ అందరూ నాతో ఈ మాట చెప్పారు. ట్యూన్స్‌లో కూడా లిరిక్స్ చాలా చక్కగా కూర్చుంటాయి. నేనొక డమ్మి లిరిక్ అనుకునే ట్యూన్ చేసుకుంటాను. నను ఎలాంటి హుక్ లైన్స్ అనుకుంటున్నానో రైటర్స్‌కి ఈజీగా తెలుస్తుంది.

**ఈ సినిమా వరకు మీరు ఫేస్ చేసిన ఛాలెంజెస్ ఏమిటీ?**

ఇందులో నాలుగు సాంగ్స్ ఉన్నాయి. ఈ నాలుగు పాటలు ఛాలెంజే. పల్లవిలో ఒక స్టోరీ ఉంటుందిద. చరణంలో మరో ఎమోషన్ చెప్పాలి. బీజీయంలో కూడా ఆయన ఒక పర్టికులర్ ఎమోషన్‌ని డీల్ చేస్తుంటారు. అవన్నీ మైండ్లో పెట్టుకుని కంపోజ్ చేయడం జరిగింది.

**ఆర్టిస్టుల ఫర్ఫామెన్స్ గురించి?**

యువ చంద్ర కృష్ణ, అన్య నాగళ్ల, అజయ్ వీళ్లంతా సినిమాకి పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యారు. చాలా అద్భుతంగా పెర్ఫార్మెన్స్ చేశారు. ఎవరు కూడా ఇందులో మేకప్ వేసుకోలేదు. నేచురల్ లైటింగ్‌లో చేయడం జరిగింది. పొట్టేల్ సినిమా మొత్తం రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది. చాలాఎమోషన్స్ క్యారీ అవుతుంటాయి. విలన్, హీరో ఎపిసోడ్స్‌లో హై మ్యూజిక్ ఉంటుంది. అజయ్ క్యారెక్టర్‌కి మ్యూజికల్‌గా చాలా మంచి ఎలివేషన్ ఉంటుంది.

**నిర్మాతల గురించి?**

ప్రొడ్యూసర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఖర్చు చేశారు. మేము అనుకున్న సింగర్స్‌తో పాడించాం. అనురాగ్ కులకర్ణి, పెంచల్ దాస్ ఇలా మంచి వాయిస్‌లు ఉన్నాయి. నిర్మాతలు సినిమాని బలంగా నమ్మారు.

**రీసెంట్ టైమ్స్‌లో మీ ఆల్బమ్స్ మిలియన్స్ వ్యూస్‌కి రీచ్ అయ్యాయి అని అనిపిస్తుంది?**

చాలా హ్యాపీగా ఉంది. రీసెంట్ టైమ్స్‌లో ఊరుపేరు భైరవకోనలోని నిజమైన చెబుతున్నా, అంతకుముందు బావుంటుంది. నువ్వు నవ్వితే, ఇవన్నీ కూడా ఆడియెన్స్ విని వాటిని ఓన్ చేసుకొని హిట్ చేశారు.



# 'ఈ నెల 31న ఆదిపర్వం'

**రావుల వెంకటేశ్వర్ రావు** సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం ఆదిపర్వం. ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా ఆదిపర్వం చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. 1974-90 మధ్య కాలంలో



జరిగిన యధార్థ ఘటనల సమాహారంగా ఆదిపర్వం సినిమాను రూపొందించారు దర్శకుడు సంజీవ్ మేగోటి. అమ్మోరు. అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధాన్ని ఆసక్తికరంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో, టెక్నికల్ హంగులతో ఈ సినిమాలో చూపించబోతున్నారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ఆదిపర్వం థియేటర్స్‌లోకి వస్తుందని మూవీ మేకర్స్ చెబుతున్నారు.



# 15 ఎకరాల్లో 'శర్వా 38' స్పెక్టాక్యులర్ సెట్ నిర్మాణం

చార్మింగ్ స్టార్ శర్వా ఇటీవలే తన మేడిన్‌ఇండియా ప్రాజెక్ట్ శర్వా38 ని అనౌన్స్ చేశారు. బ్లాక్ బస్టర్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను అందించే డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ప్రతిష్టాత్మక శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె రాధామోహన్ ప్రొడక్షన్ నం.15గా నిర్మించనున్నారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందే ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. శర్వా38 1960లో ఉత్తరతెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా. శర్వా38 టీం భూమి పూజతో సెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ఉత్తర తెలంగాణ స్వరూపాన్ని, వరల్డ్, కల్చర్‌ని రీక్రియేట్ చేసే మ్యాసీవ్ సెట్‌ని హైదరాబాద్ సమీపంలోని 15 ఎకరాల విస్తీర్ణంలో హై బడ్జెట్‌తో ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించారు. పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం నిర్మించిన ఈ మ్యాసీవ్ సెట్ మన చరిత్రలోని ఇంపార్టెంట్ టైమ్స్‌లోకి ఆడియన్స్‌ని తీసుకువెళ్లనుంది. ఈ సెట్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. శర్వామునుపెన్నడూచూడని పాత్రలో కనిపించనున్నారు. 60ల నాటి పాత్రను పోషించడానికి అద్భుతంగా మేక్‌ఓవర్ అవుతున్నారు. శర్వా38 అత్యున్నత స్థాయి సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. సౌందర్ రాజన్‌ఎన్ డీవోపి కాగా, సెన్సేషనల్‌కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ మోస్ట్ అవైటెడ్ మూవీకి పనిచేసే తారాగణం, ఇతర ప్రముఖ సాంకేతిక నిపుణులు వివరాలు త్వరలో తెలియచేస్తారు. శర్వా38 తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'మెకానిక్ రాకీ' ట్రైలర్ లాంచ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ మెకానిక్ రాకీతో అలరించడానికి రెడీగా ఉన్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. మేకర్స్ మెకానిక్ రాకీ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న



ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మనోజ్ కటసాని డివోపిగా పనిచేస్తున్నారు. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. మెకానిక్ రాకీ నవంబర్ 22న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.




# 'లవ్ రెడ్డి ప్రీ రిలీజ్'

**ఎల్‌ఓ బాబు, రవి కిరణ్,** జకరియా సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా లవ్ రెడ్డి సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. హీరో కిరణ్ అబ్బవరం అతిథిగా లవ్ రెడ్డి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మదన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, మా హీరో అంజన్ రామచంద్ర పదేళ్లుగా చిత్ర పరిశ్రమలో కష్టపడుతున్నారు. ఎవరి సపోర్ట్ లేకుండా తన మొదటి సినిమా లవ్ రెడ్డిని ఘనంగా రిలీజ్‌కు తీసుకొస్తున్నాడు. ఆయనను చూసి మేమంతా ఇన్స్‌ఫైర్ అవుతున్నాం. ప్రొడ్యూసర్‌గా కన్నా అంజన్ ఫ్యామిలీ మెంబర్స్‌గా మేము చెప్పుకుంటాం. కంటెంట్ బాగున్న సినిమా కొత్త హీరోనా స్టార్ అనేది ప్రేక్షకులు చూడరు. కంటెంట్ పరంగా లవ్ రెడ్డి పెద్ద సినిమానే అన్నారు. ప్రొడ్యూసర్ యశస్విని మాట్లాడుతూ, లవ్ రెడ్డి సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ చూస్తే ప్రతి అమ్మాయి తననే పోల్చుకుంటుంది. అలాగే హీరో క్యారెక్టర్‌తో అబ్బాయిలు రిలేట్ అవుతారు. సినిమాలో మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అన్నీ బాగుంటాయి. లవ్ రెడ్డి సినిమాను ఈ నెల 18న థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయండి అన్నారు. యాక్టర్ గణేష్ మాట్లాడుతూ, లవ్ రెడ్డి సినిమాలో హీరో బ్రదర్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. ఈ క్యారెక్టర్‌లో నటించే అవకాశం కల్పించిన దర్శకుడు స్మరణ్ రెడ్డికి థాంక్స్ చెబుతున్నా అన్నారు. యాక్టర్ తిలక్ మాట్లాడుతూ, మాది బెంగళూరు. అక్కడ థియేటర్ ఆర్ట్స్ చేశాను. తెలుగులో నా ఫస్ట్ ఫిల్మ్ లవ్ రెడ్డి. ఇలాంటి మంచి మూవీతో తెలుగు ఆడియెన్స్‌కు పరిచయం అవుతుండడం సంతోషంగా ఉంది అన్నారు. నటి జ్యోతి మాట్లాడుతూ, మా లవ్ రెడ్డి సినిమాకు క్వాలిటీ మ్యూజిక్ ఇచ్చాం. మ్యూజిక్ కోసం చాలా డిస్కషన్స్ చేసుకున్నాం. సాంగ్స్‌కు మీ దగ్గర నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాను కూడా ఇలాంటి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ స్మరణ్ రెడ్డి మాట్లాడుతూ, హీరో కిర్ అబ్బవరం నాకు చాలాకాలంగా తెలుసు. ఆయన ఎంతో డెడికేషన్‌తో కష్టపడి ఈ రోజు ఒక మంచి పొజిషన్‌కు రావడం హ్యాపీగా ఉంది. ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చే వారికి కిరణ్ ఒక ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తున్నారు. అంజన్ రామచంద్ర నేను రెండేళ్ల కిందట లవ్ రెడ్డి మూవీ స్టార్ట్ చేశాం. అంజన్ మా మూవీ ముందుకు వెళ్లేల ఎంతో కష్టపడ్డాడు. ఇద్దరు ప్రొడ్యూసర్స్ పది మంది అయ్యారు. ఎంతో నమ్మకంతో మా మూవీని రిలీజ్ దాకా తీసుకొచ్చాం. జీఎస్‌కె మీడియా శ్రీనివాస్ అన్న ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రమోషన్ చేస్తున్నారు. రీసెంట్‌గా హిందూపూర్‌లో ప్రివ్యూస్ వేశాం అన్నారు. హీరోయిన్ శ్రావణి మాట్లాడుతూ, కిరణ్ ప్రతి సినిమా టీజర్, ట్రైలర్ ఏది రిలీజైనా ఫస్ట్ చూసేది అంజన్ రామచంద్ర. తన ఫ్రెండ్ అంటే అంజన్‌కు అంత అభిమానం అన్నారు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీలో ఎదగడం కష్టం. చాలా డెడికేషన్‌తో నా ఫ్రెండ్ కిరణ్ ఒక మంచి స్థాయికి చేరుకున్నాడు. అతని సక్సెస్ పట్ల సంతోషంగా ఉంది అన్నారు. అతిథిగా వచ్చిన హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ నేనూ, అంజన్ షార్ట్ ఫిలింస్ నుంచి వచ్చాం. ఆఎమోషనల్ బాండింగ్ మా మధ్య ఉంది. చాలా మంది ఇక్కడ కష్టాలు పడలేక, ఆర్థిక ఇబ్బందులతో తిరిగి వెళ్లిపోయారు. అంజన్ గట్టిగా నిలబడి ఉన్నందుకు అతనికి థాంక్స్ చెబుతున్నా అన్నారు.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఫస్ట్ లుక్

**30 రోజుల్లో** ప్రేమించడం ఎలా సినిమాతో బ్లాక్‌బస్టర్ డెబ్యు చేసిన పాపులర్ యాంకర్-టర్న్డ్-హీరో ప్రదీప్ మాచిరాజు తన రెండవ సినిమాతో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పిల్లి ప్రదీప్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మాంక్స్ అండ్ మంకీస్ నిర్మిస్తున్నారు. మేకర్స్ మూవీ టైటిల్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి అని అనౌన్స్ చేశారు. కో ఇన్సిడెంట్లీ ఇది పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మొదటి సినిమా టైటిల్ కావడం విశేషం. టైటిల్ అనౌన్స్‌తో పాటు, ఫస్ట్ లుక్, మోషన్ విడియోను రిలీజ్ చేశారు. గ్రీన్ బ్యాక్‌డ్రాప్‌లో ప్రదీప్, దీపిక కళ్లలోకి చూస్తూ కనిపించిన ఫస్ట్ లుక్ వారి డాజ్లింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. మోషన్ విడియోలో విలేజ్‌లో గందరగోళ పరిస్థితి మధ్య ప్రదీప్ ఇంటి నుంచి దీపిక ఇంటికి ఫైర్‌ప్లై ప్రయాణించే బ్యూటీఫుల్ సీన్‌ని ప్రజెంట్‌చేస్తోంది. ఇదొక ప్లజంట్ లవ్ స్టోరీని సూచిస్తుంది. ప్లాట్‌లైన్‌కి వస్తే ఒక సివిల్ ఇంజినీర్ వర్క్ కోసం ఒక గ్రామంలోకి వస్తారు. అక్కడ అమ్మాయితో ప్రేమలో పడతాడు. ఇద్దరి మధ్య ఎంటర్‌టైనింగ్ ప్రేమకథ, లాఫ్ లౌడ్ మూమెంట్స్, ఊహించని మలుపులు, సర్‌ప్రైజింగ్ ప్రేమ కథగా ఉండబోతోంది. ఈ చిత్రంలో ప్రముఖ హాస్య నటులు వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి యంగ్ అండ్ ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. ప్రదీప్ మొదటి సినిమా మ్యూజికల్ హిట్, ఈ సినిమాలో కూడా మ్యూజిక్‌కి ఇంపార్టెన్స్ ఉంది. దీంతో మేకర్స్ ట్యాలెంటెడ్ కంపోజర్ రధన్‌ను ఎంపిక చేశారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు. కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్, సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తే. పులాల ప్రొడక్షన్ డిజైనర్. ఫస్ట్ లుక్ పోస్టర్, మోషన్ విడియో సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో ఆడియన్స్ ముందుకు రాబోతున్నారు. నటీనటులు: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జీఎం సుందర్, జాన్ విజయ్.



# అత్యుత్తమ స్థానంలో ఆమె !

ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌కి డైరెక్టర్ జనరల్ (డిజిఎఎఫ్ఎంఎస్)గా ఎంపికయ్యారు వైస్ అడ్మిరల్ ఆరతీ సరీన్. ఆ హోదాను అందుకున్న తొలి మహిళా ఆఫీసర్ ఆవిడ. 45 మంది మగవాళ్ల తరవాత ఆమె ఈ స్థానాన్ని అధిరోహించారు. డీజీగా త్రివిధ దళాల మెడికల్ సర్వసెస్‌కీ నాయకత్వం వహిస్తారు. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో సాయుధ దళాలకుసంబంధించిన మెడికల్ పాలసీలను పర్యవేక్షిస్తారీమె. భారత సాయుధ దళాల చరిత్రలోనే అత్యున్నత స్థాయి మహిళా అధికారిణి ఆరతి. ఈవిడది నేవీ నేపథ్యమున్న కుటుంబం. నాన్న 41 ఏళ్లు, సోదరుడు 30 ఏళ్లు, సేవలు అందించారు. వాళ్ల స్ఫూర్తితో ఈమె కూడా రక్షణ రంగంలోకి అడుగుపెట్టారు. విశాఖపట్టంలో స్కూలింగ్ పూర్తయ్యాక పుణెలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజ్‌లో వైద్యవిద్యలో చేరారు. రేడియాలో ఎండి, రేడియాలజీలో ఎండి, రేడియేషన్ ఆంకాలజీలో పట్టానీ పొందారు. యూనివర్సిటీ ఆఫ్ పిట్స్ బర్గ్‌లో 'గామా నైఫ్ సర్జరీ'లో శిక్షణనీ తీసుకున్నారు. ఈవిడ క్యాన్సర్ స్పెషలిస్ట్. 38 ఏళ్ల కెరియర్ ప్రస్థానంలో త్రివిధ దళాల్లో పనిచేసిన ఘనత ఆరతిది. ఆర్మీలో లెఫ్టినెంట్ నుంచి కెప్టెన్ స్థాయికి ఎదిగారు. నేవీలో సర్జన్ వైస్ అడ్మిరల్‌గా..ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్ మార్షల్‌గా పనిచేశారు. కోల్‌కతా ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్ అత్యాచార ఘటన గుర్తుండే ఉంటుందిగా! దాన్ని సుప్రీంకోర్టు సుమోటోగానూ తీసుకుంది. వైద్య నిపుణులకు సురక్షిత వాతావరణం, ప్రోటోకాల్స్‌రూపకల్పన కోసం ఓ టాస్క్‌ఫోర్స్‌కమిటీని రూపొందించింది. దానిలో ఆరతి కూడా సభ్యురాలు. తన పనితీరుతోఎన్నో పురస్కారాలను అందుకున్న ఆరతి



ఈ ఏడాది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతి విశిష్ట సేవా మెడల్‌నీ అందుకున్నారు. నారీశక్తికి అమె ప్రతీక అంటూ రక్షణశాఖ కొనియాడటమే కాదు.. ఈవిడని రక్షణ రంగంలోకి రావాలనుకునే యువతులకు స్ఫూర్తిగానూ పేర్కొంది.

# యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తూ..




**సూర్యకిరణాలు భూమిని చేరనంతవరకూ చుట్టూ అంధకారమే! ఆ వెలుగు ఉంటేనే మనకు ఆహారమైనా.. ఆరోగ్యమైనా! అలా మన జీవితాల్లో తమ పరిశోధనలతో వెలుగులు నింపేవారే శాస్త్రవేత్తలు. ఈమె సూర్య సంబంధిత దేవతే! జ్ఞాన ప్రదాయిని కూడా. గాయత్రీదేవిలా ఆరోగ్యరంగంలో వెలుగులు నింపుతోన్న స్త్రీ శక్తి చంద్రిమా సాహా. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..**

మనసుండాలే కానీ సామాన్యంగా కనిపించే దానిలోనూ అద్భుతాన్ని చూడొచ్చు అనేవారు నాన్న. ఆయన ఫొటోగ్రాఫర్. అమ్మేమో ఆర్టిస్ట్. పైగా స్త్రీవాది. ఊహలకు రెక్కలు తొడగమని చంద్రిమని ప్రోత్సహించేవారామె. తనలోని పరిశోధకురాలినినిద్రలేపింది వీళ్లిద్దరే అంటారు చంద్రిమా సాహా. ఈవిడది కోల్‌కతా .నేర్చుకోవాలనే ఆసక్తి పెంచాలని అమ్మానాన్నలు ఆమెకో టెలిస్కోప్ ఇచ్చారు. అనంతవిశ్వాన్ని పరిచయం చేయాలనుకుంటే.. ఆమె కన్ను మైక్రోస్కోప్ పడింది. చుట్టుపక్కల చెరువులు, బావులు, కాలువల నుంచి నీరు తేవడం..వాటిని మైక్రోస్కోప్ కింద పరీక్షించడం.. రోజూ ఆవిడకి ఇదే పని. అదే రానురానూ ఆవిడలో బయాలజిస్ట్ కావాలన్న కోరికను పెంచాయి. కోల్‌కతా యూనివర్సిటీ నుంచి డిగ్రీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీ నుంచి పిహెచ్‌డి పూర్తిచేశారు. అమెరికాలోని కనాసా మెడికల్ సెంటర్‌లో రెండేళ్లు పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్ చేసి, న్యూయార్క్‌లో మరో రెండేళ్లు పనిచేశారు. స్వదేశంపై ప్రేమతో తిరిగొచ్చి ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీలో రిసెర్చర్‌గా చేరారు. ఒక చిన్న కణం.. ప్రాణిగా రూపొందడం చంద్రిమకు ఆశ్చర్యంగా అనిపించేది. అందుకే తన దృష్టంతా సెల్‌బయాలజీపైనే పెట్టారామె. రోజూ మన శరీరంలో ఎన్నో కణాలు చనిపోతాయి. మరెన్నో పుట్టుకొస్తాయి. ఆ చనిపోయే కణాల మరణానికి దారితీసే క్రమాన్ని కనుక్కోవడంపై పరిశోధనలు చేస్తున్నారు. దీనికోసం కాలా అజార్ (బ్లాక్ ఫీవర్)కి కారణమయ్యే లీష్మేనీయా అనే పారాసైట్, క్యాన్సర్ కణాలపైనా రిసెర్చ్ చేస్తున్నారామె. కణాల చావు వెనకనున్న మెకానిజాన్ని తెలుసుకుంటే క్యాన్సర్ సహా ఎన్నో దీర్ఘకాలిక అనారోగ్యాలకు మందులు కనిపెట్టొచ్చనేది ఆమె అభిప్రాయం. ఒత్తిడి సమయంలో కణాలు స్పందించే, వాతావరణ మార్పులకు అనుగుణంగా వాటినవి మలుచుకునే తీరుపై ఆమె చేసిన పరిశోధనలు చాలా సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాయి. తన సేవలకు గుర్తింపుగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్, నేషనల్ అండ్ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ద వరల్డ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి పురస్కారాలెన్నో అందుకున్నారు చంద్రిమ. దేశవిదేశాల్లోని ప్రతిష్ఠాత్మక సైన్స్ అకాడమీల్లో కౌన్సిల్ మెంబర్, అడ్వైజర్‌గానూ చేశారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీకి ప్రెసిడెంట్ అయ్యారు. 80 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న సంస్థలో ఆ హోదాకి చేరుకున్న తొలి మహిళ ఆవిడ. నేను చేరిన కొత్తలో శాస్త్రవేత్తలు దాదాపుగా అందరూ మగవారే. పైగా నేనే చిన్న షేక్‌హ్యాండ్ సరికదా.. మాట కూడా కలిపేవారుకాదు. అలా లింగ వివక్ష చూపడం, మన పనిని పట్టించు కోకపోవడం.. వీటితో చాలావరకూ అనాసక్తి కలుగుతుంది. కానీ నాకవి ప్రేరణను కలిగించేవి. పట్టుదలను పెంచేవి. కాబట్టే విజయవంతమైన శాస్త్రవేత్తగా అందరి ముందూ నిలిచా. జీవితం ఖాళీ కాన్వాస్ లాంటిది. దాన్ని అందంగా, మంచి జ్ఞాపకంగా తీర్చిదిద్దు కోవడం మనచేతిలోనే ఉంది. నా లక్ష్యం.. లోకానికి సాయపడటం. దానిపై దృష్టిపెడితే మిగతావేవీ కనిపించేవి కాదు అంటారు 72 ఏళ్ల చంద్రిమా. యువ మహిళా శాస్త్రవేత్తలను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారీమె. అన్నట్టూ ఈవిడ పశ్చిమ్ బంగ తొలి మహిళా క్రికెట్ జట్టుకి వైస్‌కెప్టెన్, ఆల్ ఇండియా రేడియోలో తొలి మహిళా క్రికెట్ వ్యాఖ్యాత కూడా. చిన్న మైక్రోస్కోప్‌తో మొదలైన ఆమె ప్రయాణం ఎంతో మందికి మార్గదర్శకంగా నిలవడం స్త్రీశక్తికి నిదర్శనమే కదూ.

# అందానికి నాలుగు చిట్కాలు !



**సౌందర్య పోషణపై శ్రద్ధ పెట్టాలని ఉన్నా.. అంత సమయం ఉండదు చాలామందికి.కానీ తైవాన్ మహిళలు కేవలం నాలుగే నాలుగు దశల్లో..తక్కువ సమయంలోనే తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకుంటారట.**

**క్లెన్సింగ్..** ఇందులో భాగంగా.. చర్మంపై పేరుకున్న దుమ్ము దూళి, చెమట, జిడ్డుదనాన్ని తొలగించు కోవడానికి సహజసిద్ధమైన క్లెన్సర్లను ఉపయోగిస్తుంటారు. సోయా పాలు, వైట్ టీ, వెదురు



ఎక్స్‌ట్రాక్ట్స్‌తో ముందు తమ చర్మాన్ని శుభ్రం చేసుకుంటారు.

**టోనింగ్...** ఇక రెండో దశలో టీట్రీ ఆయిల్, హైల్యురోనికామ్లం, మొక్కల ఎక్స్‌ట్రాక్ట్స్.. వంటి వాటితో టోనింగ్ చేసుకుంటారు. ఇది పిగెనమంటేషన్ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు చర్మంలో సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తుంది. తద్వారా చర్మం తాజాగా మారుతుంది.

**మాయిశ్చరైజింగ్...** చర్మం ఎంత తేమగా ఉంటే అందం అంతగా ఇనుమడిస్తుంది. ఈ క్రమంలో చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం చాలా ముఖ్యం. తైవాన్ మహిళల తరిగిపోని అందానికి ఈ ఇదే కారణమంటున్నారు నిపుణులు. చైనాలో విరివిగా దొరికే మూలికలు, అక్కడి వృక్ష సంబంధిత పదార్థాలతో తయారు చేసిన మాయిశ్చరైజర్స్‌ని వారు రోజూ ఉపయోగిస్తుంటారట! దీంతో పాటు నీళ్ల ఎక్కువగా తాగడం, నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాల్ని తినడం.. ఇవన్నీ అక్కడి మహిళలు క్రమం తప్పకుండా పాటిస్తుంటారట.

**షీట్ మాస్క్.....** తైవాన్ మహిళ ల బ్యూటీ రొటీన్ షీట్ మాస్క్‌తోనే పూర్తవుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కాటన్ లేదా సెల్యులోజ్ వంటి మొక్కల ఆధారిత పదార్థాలంతో తయారు చేసిన షీట్‌మ మాస్క్‌లను పావుగంట పాటు ముఖంపై వేసుకొని సేదదీరుతారట! ఆపై వాటిని తొలగించు కొని తక్షణ మెరుపును సొంతం చేసుకుంటారట.

# అమ్మాయిలకు ఇలా చెప్పకూడదు..

**ఏ పేరెంట్స్ అయినా తమ కూతురు సంతోషంగానే ఉండాలని కోరుకుంటారు. తన భవిష్యత్ బాగుండాలని కెరీర్, రిలేషన్‌సిప్, పెళ్లి, పిల్లలకు సంబంధించి ఎన్నో జాగ్రత్తలు చెబుతుంటారు. ఈ క్రమంలో ప్రస్తుతం చాలా మంది పేరెంట్స్ ఈ విషయంలో ఎంతో అడ్వాన్స్‌గా ఆలోచిస్తున్నారు. అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు అండగా నిలుస్తూ, అడుగడుగునా వారిని ప్రోత్సహిస్తున్నారు.**

అయితే ఇప్పటికీ కొంతమంది పేరెంట్స్ మాత్రం వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే రీతిలో ప్రవర్తిస్తుంటారు. ప్రతి విషయంలోనూ అబ్బాయిలతో పోలుస్తూ అమ్మాయిలను తక్కువ చేసి మాట్లాడు తున్నారు.చదువు, కుటుంబ నేపథ్యం, తాము పెరిగిన వాతావరణం..మొదలైన అంశాలు ఇందుకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు.

ఈ నేపథ్యంలో చదువు, కుటుంబ నేపథ్యాలతో సంబంధం లేకుండా ఎవరైనా సరే పేరెంట్స్‌గా చెప్పే మాటలు అమ్మాయిల్లో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించేలా, ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే లా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ వారి ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉండకూడదంటున్నారు.



✦. నువ్వు ఒక అమ్మాయివని గుర్తు పెట్టుకో నీ హద్దులో నువ్వు ఉంటే మంచిది.
✦ నీకు ఏది మంచిదో చెడ్డదో మాకు తెలయదా?ఇంకోసారి ఎదురు ప్రశ్నలు వేయద్దు.
✦. అమ్మాయిలు గట్టిగా మాట్లాడకూడదు. పెద్దగా నవ్వకూడదు.
✦ రోజురోజుకీ లావైపోతున్నావు.. ఇలా అయితే పెళ్లి కావడం కష్టం బరువు తగ్గడానికి ప్రయత్నించచ్చు కదా అని ఇలా చెప్పకూడదు.
✦ నువ్వు వంట చేయడం నేర్చుకోవాలి. లేకపోతే పెళ్లయ్యాక కష్టం.,
✦.ఇది అమ్మాయిలు చేయాల్సిన ఉద్యోగం/పని కాదు.
✦ మగరాయుడిలా ప్రవర్తించద్దు.
✦. అబ్బాయిల మాదిరిగా అమ్మాయిలకు ఎక్కువమంది ఫ్రెండ్స్ ఉండ కూడదు.
✦. అమ్మా యిలు ఒంటరిగా ఉండకూడదు. ఒంటరిగా ఎక్కడికీ వెళ్లకూడదు.
✦ నువ్వు ఈ పని చేయలేవు.నీకు చేతకాదు.. అన్నయో, తమ్ముడో చెస్తాడులే.
✦ ఎప్పటికైనా పెళ్లి చేసుకోవాలినసందే. అత్తారింటికి వెళ్లిపోవాల్సిందే., నీ కోసం బాగా డబ్బున్న, జీవితంలో స్థిరపడిన అబ్బాయి కోసం వెతుకుతున్నాం. మేం చెప్పినట్టు పెళ్లి చేసేసుకో.. చదువు, కెరీర్ గురించి ఆలోచించకు.
✦ మహిళలకు ఎప్పుడైనా భర్త తోడు ఉండాల్సిందే.. సొంతంగా బతకడం కష్టం.
✦ పెళ్లి చేసుకోవాలి. పిల్లల్ని కనాలి. పిల్లలు లేని మహిళల జీవితం అసంపూర్ణమే. ఇలాంటి విషయాల గురించి చెప్పరాదు. వారిలో అంతులేని ధైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందేలా ఉడాలి.ఆడ, మగా తేడా లేకుండా వారిన నచ్చిన రంగంలో దూసుకు పోయేలా, ఎలాంటి పరిస్థితుల్లో అయినా సరే స్వతంత్రంగా బతికేలా ప్రోత్సహించాలి.

# వంటగదికీ కొన్ని మొక్కలు !

**ఇంటి లోపల మొక్కలు పెంచడం ఇప్పుడు కొత్త విషయమేమీ కాదు. మరి వంటగది సంగతేంటి? అక్కడా పెంచుతున్నా?** ఓ కొత్తిమీర, టొమాటో, పచ్చిమిర్చి అంటూ జాబితా తీయకండి. వంటలో సాయపడతాయి సరే! ఆరోగ్యం మాటేంటి? అందుకే వీటికీ చోటివ్వండి. కమ్మనైన పోపు వాసన..నోరూరించే వంటకాల ఘుమఘుమలే కాదు..పొగ, కాగిన నూనెల నుంచి విడుదలయ్యే కొన్ని వాయువులు మన ఆరోగ్యానికి చేటు చేస్తాయి. అందుకే వంట గదిలో మొక్కలకు చోటివ్వమంటోంది నాసా పరిశోధన. ఆ జాబితా ఓ



ముందుంది 'పామ్' మొక్క. ఇది గాలిని శుభ్ర పరచమే కాదు హ్యూమిడిఫైయర్ గానూ పనిచేస్తుంది. పోనీ ఓ చిన్న కలబంద మొక్కను పెంచండి. అందమైన కుండీలో పెడితే చూడటానికీ అందంగా ఉంటుంది. నీటి అవసరమూ తక్కువే. దీనిలోని సాపోనిన్స్, ఆక్సిన్స్, గిబ్బరెలిన్స్ వంటి రసాయనాలు, ఎంజైమ్‌లు గాలిని శుభ్రపరుస్తాయి. అంతేనా.. పొరపాటున చేయి వగైరా కోసుకున్నా దీని జెల్ మందులా పనిచేస్తుంది. ఇంటికి శుభప్రదం అని మనీ ప్లాంట్‌నీ, వెదురు మొక్కనీ పెంచుతుంటాం కదా! వాటిని వంటగదికి చేర్చినా మంచిదే. పెద్దగా పట్టించుకోవాల్సన పని ఉండదు. ఆరోగ్యానికి ఆరోగ్యం. కాగిన నూనెలో అలా కాయగూరలు వేయగానేకమ్మని వాసనైతే వస్తుంది కానీ.. ఈ క్రమంలో బోలెడు రసాయనిక చర్యలూ జరుగుతాయి. వాటి నుంచి దీర్ఘకాలంలో హాని కలగొద్దంటే స్నేక్ పుదీనా మొక్కలకు చోటివ్వండి. మామూలుగా వంటదిలో ఆడుతూ పాడుతూ పనిచేయడం కంటే.. ఎక్కడ మాడుతుందో, సమయానికి వంట పూర్తవుతుందో లేదో అంటూ కంగారుపడుతూ పనిచేస్తుంటారు కదా అందుకే, వీటికి చోటిస్తే కిచెన్‌కి అదనపు అందాన్ని ఇవ్వడంతోపాటూ మనసునీ ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి.

# ఈ మాత్రలు సొంతంగా వాడరాదు..



**ఈ మాత్రలు సొంతంగా వాడరాదు..అప్పుడే పిల్లలు వద్దనుకునే వారు, నెలసరి సమస్యలతో బాధపడే వారు.. గర్భనిరోధక మాత్రలు వాడుతుంటారు. అయితే వీటిని వాడడం వల్ల భవిష్యత్తులో సంతానోత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడుతుందని, బరువు పెరుగుతామేమోనని.. ఇలా ఈ మాత్రల గురించి కొంతమందిలో పలు అపోహలు, సందేహాలు ఉంటాయి. వీటిపై ఉండే కొన్ని అపోహలు అసలు అవాస్తవాలను తెలుసుకుందాం..**

**ఎలా వాడాలంటే..** గర్భనిరోధక మాత్రలో చాలావరకు కాంబినేషన్ పిల్స్‌గానే లభిస్తాయి. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్.. వంటి ప్రత్యుత్పత్తి హార్మోన్ల కలగలిసిన ఈ మాత్రలు రెండు విధాలుగా గర్భం ధరించకుండా అడ్డుకుంటాయి. అండోత్పత్తి సమయంలో అండం విడుదల కాకుండా చేయడంతో పాటు గర్భాశయంచుట్టూ ఉండే శ్లేష్మాన్ని చిక్కగా చేసి వీర్యం గర్భాశయంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటాయి. ఇలా రెండు రకాలుగా కాంటరాసెప్టివ్ పిల్స్ ఉపయోగపడతాయి.వ ఈటిని 21, 24, 28 రోజుల రుతుచక్రం ఉండే వారు రోజుకొకటి చొప్పున ఒకే సమయానికి వేసుకోవాల్సి ఉంటుంది. అయితే వీటిని ఎవరికి వారు సొంతంగా కాకుండా ముందుగా వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

**మధ్యమధ్యలో ఈ మాత్రలు వేసుకోకపోయినా పర్లేదు...** ఇది పూర్తిగా అపోహ అంటున్నారు నిపుణులు. ఎందుకంటే కాంట్రాసెప్టివ్ పిల్స్‌ని మధ్యమధ్యలో ఆపేయడం వల్ల అవాంచిత గర్భధారణ జరగొచ్చు. అలాగే నెలసరితో సంబంధం లేకుండా స్పాటింగ్,బ్లీడింగ్.. వంటివీ ఎదురవుతాయి. కాబట్టి మీకు తెలిసో తెలియకో ఈ మాత్రల్ని మానేసినట్లయితే



దానివల్ల కలిగే పర్యవసానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓసారి నిపుణుల్ని సంప్రదించి తగిన సలహా తీసుకోవడం మంచిది.తద్వారా అవాంఛిత గర్భధారణను అడ్డుకునే అవకాశాలుంటాయి.

**వీటిని ఎవరికి వారే కొనుక్కొని వేసేసుకోవచ్చు........** గర్భనిరోధక మాత్రలు వాడేముందు ఆరోగ్యస్థితిని వైద్య నిపుణుల వద్ద పరీక్షించుకొని వారి సలహా మేరకు మాత్రమే వాడాలని చెబుతున్నారు. ముఖ్యంగా రక్తం గడ్డకట్టే సమస్య ఉన్న వారు, స్థూలకాయులు, ధూమపానం అల ఉన్న వారిలో ఇవి తీవ్ర దుష్ప్రభావాలను కలిగిస్తాయట. అందుకే అలాంటి వారికి ఈ మాత్రలు సరిపడకపోవచ్చంటున్నారునిపుణులు. అయితే కచ్చితంగా వాడాలంటే మాత్రం నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

**సంతాన సమస్యలొస్తాయి...** సంతాన సమస్యలకు కాంట్రాసెప్టివ్ పిల్స్‌కి సంబంధం లేదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ కోర్సు పూర్తయ్యాక పిల్స్‌ని ఆపేస్తే ప్రెగ్నెన్సీ రావడానికే ఎక్కువ శాతం అవకాశాలున్నాయంటున్నారు. అందుకే గర్భం వద్దనుకుంటే ఒక్క రోజు కూడా మానకుండా మాత్ర వేసుకోవాలని సూచిస్తున్నారు. అయితేకొంతమంది ప్రెగ్నెన్సీ కోసంప్లాన్ చేసుకునే క్రమంలో మాత్రలు వేసుకోవడం ఆపేసినా త్వరగా గర్భం ధరించకపోవచ్చు. అందుకు వారికి గతంలోనెలసరి సమస్యలుండడం, వయసు పైబడడం, సహజసిద్ధంగా గర్భం ధరించలేకపోవడం వంటివి కారణాలు కావచ్చుట.

# శపించిన పార్వతీదేవి

ఆధ్యాత్మికం

**పార్వతీదేవి వివాహం చేసుకున్న** తర్వాత శంకరుడు నూరు దివ్య సంవత్సరాలు దాంపత్య సుఖం అనుభవించాడు. అయినా వారికి సంతానం కలగలేదు. ఒకరోజు బ్రహ్మాది దేవతలు శివుని సమీపించి మీ తేజ ప్రభావంతో కలిగే పుత్రుణ్ణి లోకాలు భరించలేవు. అందువల్ల సంతాన యోచన విరమించి మీరిద్దరూ తపస్సు చేస్తేనే ముల్లోకాలు క్షేమంగా ఉంటాయి. ఆ తేజస్సును మీలోనే నిలిపి లోకాలను కాపాడండి అని ప్రార్థించారు. మహేశ్వరుడు ఇకపై నిలువరిస్తాం సరే.. కానీ ఇప్పటికే స్వస్థానం నుంచి కదలిన తేజస్సును ఎవరు భరిస్తారు? అనడిగాడు. భూదేవి మాత్రమే భరించగలదన్నారు దేవతలు. పరమేశ్వరుడి తేజస్సు పర్వతాలు. వనలతో నిండిన భూమి మీద వ్యాపించింది. అగ్ని, వాయు దేవుళ్లను కూడా శివ తేజస్సును భరించమని దేవతలు ఆజ్ఞాపించారు. దాంతో అగ్నితో కూడిన శివ తేజస్సు శ్వేత పర్వతమైంది. అక్కడ అగ్ని, సూర్యుల తేజస్సుతో సమానమైన తేజస్సు గల రెల్లు గడ్డి ఏర్పడింది. అక్కడే కుమారస్వామి జన్మించాడు. కృత్తికలు పాలిచ్చి పెంచడం వల్ల కార్తికేయుడిగా, అగ్ని ధరించడం వల్ల అగ్ని సంభవుడుగా ప్రసిద్ధి చెందాడు శివనందనుడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీదేవి దేవతల మీద కోపించింది. నా భర్తతో పుత్రుని పొందాలన్న కోరిక తీరనివ్వలేదు. కనుక మీకు భార్యలతో సంతానం కలగదు. వాళ్ల సంతానవతులు కాలేరు అంటూ ఆగ్రహంతో శపించింది. భూదేవినుద్దేశించి నువ్వు చౌడునేల లాంటి రూపాలు పొందుతావు. ఎందరో రాజులకు భార్యవై, వాళ్ల పాలనలో ఉంటావు. నీక్కూడా సంతాన సుఖం ఉండదు అని శపించింది. అది



మొదలు దేవతలు, భూదేవి సంతానభాగ్యం కోల్పోయారు.

# ధుస్కా ఎవరికైనా నచ్చేస్తుంది !



**ఇరుగు పొరుగు రాష్ట్రాల** వంటలు కొన్ని సుపరిచితమైనా.. ఎక్కువ శాతం వంటలు మనకు కొత్తగా అనిపిస్తాయి. 'ధుస్కా' అలాంటిదే. ఇది ఝార్ఖండ్ వాసులకు ప్రియమైంది. ఎలా చేస్తారంటే. రెండు కప్పుల బాస్మతి బియ్యం, ఒకకప్పు శనగ పప్పులను నాలుగైదు గంటలు నానబెట్టాలి. నాలుగు పచ్చిమర్చి కొద్దిగా అల్లం, నాలుగు వెల్లుల్లి రెబ్బలు వేసి..గ్రైండ్ చేయాలి. అందులో చారెడు కొత్తిమీర తరుగు,కాస్త పసుపు, తగినంత ఉప్పు, ఉల్లిపాయ ముక్కలు వేసి కలపాలి. పిండి మరీ గట్టిగా లేదా మరీ జారుగా ఉండకూడదు. చిన్న గరిటెలోకి పిండి తీసుకుని.. మెల్లగా నూనెలోకి వదలాలి. పునుగుల్లా బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే.. వహ్వా అనిపించే ధుస్కా సిద్ధం. ఇవి వేడి వేడిగా తింటే.. ఎంతో రుచిగా ఉంటాయి. ఆలూ టొమాటో లాంటి కూరతో లేదా ఏ పచ్చడితోనైనా తినొచ్చు. సులువైన ఈ వంటకం నచ్చితే.. మీరూ ప్రయత్నించండి.

# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్





ఆట



**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్రలో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుంతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనర‌ల్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గిల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చు. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

## డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝంగ్ చేతిలో పరాజయం చెందింది.

## షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

## ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

### మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారారష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రేర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.





# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు

### 46 పరుగులకే ఆలౌట్

### 134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఒ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కే 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్‌ఎస్‌ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



# లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..



**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.

# హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్‌ఎస్‌ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.

# మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.





# అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.






# వాణిజ్యం

## టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళ నాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్‌హెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.